

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 17, డిసెంబర్ 2023 16 పేజీలు


ఓటరు జాబితా సమగ్రంగా ఉండే విధంగా....

## చర్యలు చేపట్టాలి

▪ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



9 పేజీలో...

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హనుమకొండ జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్రంగా ఉండేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో శనివారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం ఎన్నికల

బూత్ లెవల్ అధికారుల విధులు అంశాలపై....

## శిక్షణ



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నూతన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు బూత్‌లెవల్ అధికారుల విధులు తదితర అంశాలపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. శని వారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో

16లో..

- ఏ మాత్రం ఆలస్యం చేసినా బాధ్యత మీదే ఉంటుంది
- ఇప్పటికే పనులు ఆలస్యం కావడంతో ఇబ్బందులు ఎదురవుతాయి
- కొత్త ప్రణాళిక ప్రకారంగా అధికారులు జాతరలో పనుల్లో ఉండాలి
- వారానికి ఒకసారి పనులపై సమీక్ష ఉంటుంది
- నేడు మేడారంలో జాతర పనులపై మంత్రి సీతక్క సమీక్ష ఉంటుంది



2 పేజీలో...

మేడారం పనులపై ....

## అప్రమత్తంగా ఉండాలి

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతర సమీపిస్తున్నందున అన్ని శాఖల అధికారులు ఇప్పటికే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. శనివారం మేడారాన్ని సందర్శించారు. జాతర పనులను ప్రభుత్వం ఆదేశించిన విధంగా చేపట్టాలన్నారు. భక్తుల రద్దీ ఇప్పటికే పెరిగినందున తొందరగా పనులు చేపట్టాలని తెలిపిన విధంగా ప్రారంభించాలన్నారు. ఏ మాత్రం ఆలస్యం చేస్తే బాగుండ దని అన్నారు. ఏడు శాఖల అధికారులు వాళ్ళకు కేటాయించిన పనుల్లో ఉండాలని, చేపట్టిన పనుల పరిశీలన ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటారు. జిల్లా మంత్రులు కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రారంబించా లన్నారు. నేడు పంచాయతీ రాజ్ శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శిస్తున్నారు. గతంలో జరిగిన పనుల ఆలస్యం ఇప్పుడు కుదరదని, ఏ మాత్రం లోటుపాట్లు జరిగినా పనులు చేపట్టిన అధికారులదే బాధ్యత ఉంటుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమీక్షలో విన్న విషయాలు ప్రకారంగా తొందరగా పనులు వారంలోగా




కలగానే నిషేధం.. విచ్చలవిడిగా....

## వినియోగం

▪ పొంచి ఉన్న పర్యావరణ ముప్పు

▪ పట్టించుకోని అధికారులు, పాలకులు

2 పేజీలో...



*పరకాల- ప్రభాతవార్త:*

పరకాల పట్టణంతో పాటు గ్రామాలలో పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదం మూడునాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. పట్టణ కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కిరాణా షాపులలో ప్లాస్టిక్ వాడకాన్ని యథేచ్చగా కొనసాగిస్తున్నారు. ప్రతి ఆదివారం పట్టణ కేంద్రంలోని వారసంతలో కూరగాయలకు వివిధ రకాల వసుత్వఉలకు ప్లాస్టిక్ సంచుల లోనే తీసు కెళ్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్లాస్టిక్ వాడకం వలన ప్రజలకు ఆరోగ్యహాని జరుగుతుందని తెలిసిన ప్లాస్టిక్ వాడకం తగ్గడం లేదు. దీనికి తోడుగా ప్లాస్టిక్ నిషేదంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో ప్లాస్టిక్ నిషేదం కలగానే మిగిలిపోయింది.

### ప్లాస్టిక్ వద్దు.... పర్యావరణం ముద్దు...

గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ నిషేదం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్లాస్టిక్ వడకం వలన జరిగే అనార్థాలు డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిల్వ ఉండటం వలన దోమల సంఖ్య పెరిగి, ప్రజలకు వ్యాదులు ప్రబలుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కరగకపోవడం వలన ప్లాస్టిక్ మయమై భూగర్భజలాలు తగ్గిపోతాయి. ప్లాస్టిక్‌ను కాల్చడం వలన పర్యావరణానికి నష్టం కలుగుతుంది. ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్ వాడకం రోజు రోజుకి పెరుగుతంది. చెరువులు, వాగులు, కుంటలలో ప్లాస్టిక్ పాడేయడం వలన నీరు కలుషితమవుతుంది. దాని వలన నీటిలో జీవించే జీవుల ప్రాణానికి హానిగా మారి వాటి మనుగడకే ప్రమాదం కలుగుతుంది. ప్లాస్టిక్ కవర్లు తిన్న మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ వాడకంలో కలిపే రంగుకు ఉపయోగించే రసాయనాల వల్ల నేలలోని పంటలకు ఉపయోగపడే పురుగులు చనిపోయి నేల కాలుష్యంగా ఏర్పడి నేల సారవంతం తగ్గుతుంది. ప్లాస్టిక్ నిషేదం అమలు మూడు రోజుల ముచ్చటగానే మిగిపోయింది. పట్టణ కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ప్లాస్టిక్ వాడిన వ్యాపారులకు, వారసంతలో నిర్వహిస్తున్న వ్యాపారులకు

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే....

## బిల్లులు చెల్లింపులు

- అగ్రిమెంట్ నిబంధనల మేరకు పనులు పూర్తి చేయాలి
- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా
- బడా భవనాల అనుమతుల మంజూరుకై క్షేత్రస్థాయి పరిశీలన

16 పేజీలో...

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

గ్రేటర్ వరంగల్ మహానగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు జరుపుతాయని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బల్దియా పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తి అయిన పలు అభివృద్ధి పనులు బిల్లుల చెల్లింపుల కోసం హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి స్వయంగా కమిషనర్ క్షేత్రస్థాయిలో నిర్మాణాలు సిబ్బందితో కలిసి టేపుతో కొలతలను వేయించి నాణ్యతను పూర్తిస్థాయిలో పరిశీలించిన

# కలగానే నిషేధం... విచ్చలవిడిగా వినియోగం

**మొదటి పేజి తరువాయి :**

**ప్లాస్టిక్ వద్దు.... పర్యావరణం ముద్దు...**

గ్రామీణ ప్రాంతాలలో ప్లాస్టిక్ నిషేదం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్లాస్టిక్ వడకం వలన జరిగే అనార్థాలు డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిల్వ ఉండటం వలన దోమల సంఖ్య పెరిగి, ప్రజలకు వ్యాదులు ప్రబలుతున్నాయి. ప్లాస్టిక్ భూమిలో కరగకపోవడం వలన ప్లాస్టిక్ మయమై భూగర్భ జలాలు తగ్గిపోతాయి. ప్లాస్టిక్‌ను కాల్చడం వలన పర్యావరణానికి నష్టం కలుగుతుంది. ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిల్స్ వాడకం రోజు రోజుకి పెరుగుతంది. చెరువులు, వాగులు, కుంటలలో ప్లాస్టిక్ పాడేయడం వలన నీరు కలుషిత మవుతుంది. దాని వలన నీటిలో జీవించే జీవుల ప్రాణానికి హానిగా మారి వాటి మనుగడకే ప్రమాదం కలుగుతుంది. ప్లాస్టిక్ కవర్లు తిన్న మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ప్లాస్టిక్ వాడకంలో కలిపే రంగుకు ఉపయోగించే రసాయనాల వల్ల నేలలోని పంటలకు ఉపయోగపడే పురుగులు చనిపోయి నేల కాలుష్యంగా ఏర్పడి నేల సారవంతం తగ్గుతుంది. ప్లాస్టిక్ నిషేదం అమలు మూడు రోజుల ముచ్చటగానే మిగిపోయింది. పట్టణ కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ప్లాస్టిక్ వాడిన వ్యాపారులకు, వారసంతలో నిర్వహిస్తున్న వ్యాపారులకు సైతం జరిమానాలు విధించిన అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్లాస్టిక్ వినియోగం కొనసాగుతూనే ఉంది.

**అధికారుల అవగాహన కరువు....**

ప్లాస్టిక్ వాడకం వలన జరిగే నష్టాలపై అవగాహన కల్పించే అధికారులు కరువయ్యారు. ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేదంపై కేవలం ఫ్లెక్సీలకు, కరపత్రాల ప్రకటనలకే పరిమితమైంది. ప్లాస్టిక్ వాడిన తరువాత ఎక్కడ పడితే అక్కడ పడేయడం వలన అది భూమిలో కలిసి పర్యావరణానికి కారణం అవుతుంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలు గ్రామాలలోని ప్రజలకు అవగాహన కల్పించాలి. యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగాన్ని వారికి మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు జరిమానాలు విధించవచ్చు. అప్పటికి ప్లాస్టిక్ వినియోగం కొనసాగితే సదరు వ్యాపార లైసెన్సును రద్దు చేసే అధికారం గ్రామ పంచాయతీకి ఉంటుంది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తేనే పర్యావరణానికి ముప్పు తప్పుతుందని దానితో పాటు ప్రజలు ఆయురారోగ్యాలతో జీవనం కొనసాగించవచ్చు.

# మేడారం పనులపై అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజి తరువాయి :**

పనులు వారంలోగా ప్రారంభిస్తే వాళ్ళకే మంచిదన్నారు. జాతర పనుల పరిసరాల్లో అదనపు కలెక్టర్ పర్య టించారు. జంపన్నవాగు వద్ద మర మ్మత్తులు చేపట్టాల్సిన స్నానఘట్టాల





పనులను ప్రారంభిస్తే బాగుంటుందన్నారు. అంతే కాకుండా పొరుగు దేశాలకు చెందిన భక్తులు పస్ర మీదుగా కొత్తూరు కాజ్వే ద్వారా జంపన్న వాగులోకి వస్తారన్నారు. కాజ్వే కూలిపోయినందున తొందరగా మరమ్మత్తు పనులను ప్రారంభించాలన్నారు. అంతే కాకుండా అడవి గ్రామాల ద్వారా ఊరట్టం వద్దకు వచ్చిన భక్తులందరూ కాజ్వే మీదుగా గద్దెలకు చేరుకుంటారు. ఈ క్రమంలో కాజ్వే నిర్మాణం వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. వెంటనే దాని పనులను ప్రారంభించాలన్నారు. అనంతరం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని పూజలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ తోట రవీందర్, డీపీవో వెంకయ్య, ఎంపీవో శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శి కే.సతీష కుమార్, గొప్ప సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# నేటి నుండి ధనుర్మాస వ్రతమహోత్సములు ప్రారంభం

**-దేశంలోనే అరుదుగా ఉండే శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయాలు**

**- 80 ఏండ్ల క్రితం మండల కేంద్రంలో వెలసిన శ్రీక్ష్మీనారాయణస్వామి ఆళ్వార్లు -ఈనెల17 నుండి జనవరి15 వరకు ధనుర్మాసోత్సవాలు**

*గార్ల, డిసెంబర్16 ప్రభాతవార్త:*

జిల్లాలోనే చరిత్ర ప్రసిద్ధి గాంచిన గార్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రతమహోత్స వాలను ఈ నెల 17వతేదీ నుండి జనవరి 15వతేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వహకులు, అర్చకులు అన్ని సన్నాహాలు చేస్తున్నారు. సూర్యుడు ధనురాశిలో ప్రవేశించడంతో ఆ ధను సంక్రమణ ముహూ ర్తంలోనే పవిత్ర ధనుర్మాస వ్రతం ఆరంభమౌతుంది. 'మాసానాం మార్గశిరోహం' మాసాలతో మార్గశిర మాసాన్ని నేను అని శ్రీకృష్ణ





భగవానుడు భగవద్గీతలో ప్రకటించాడు. గార్ల పట్టణ నడిబొడ్డున శ్రీవెంకటేశ్వరస్వామిని ప్రతిష్టించేందుకు దేవాలయాన్ని నిర్మించగా ఒకభక్తునికి దర్శనమిచ్చి కొత్తగానిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించరాదని స్వామి విముఖత వ్యక్తం చేయగా స్వామివారి అనుగ్రహం మెరకు ప్రతిష్ట నిలిచిపోయింది. ఇదే సమయంలో గార్ల పట్టణంలోని మెయిన్ రోడ్డులో యాదవ కులానికి చెందిన భక్తురాలు బంకుమల్లమ్మ గృహనిర్మాణానికి పూనుకోగా ఆ త్రవ్వకాలలో సుందరమైన విగ్రహాలు లభ్యమయ్యాయి. వాటిని లక్ష్మీనారాయణస్వామి,ఆళ్వార్లుగా గుర్తించి కాండూరి నరసింహ చార్యుల ఇంటి వద్ద ఉంచి కొంత కాలం ధూప, దీపా నైవేధ్యాలతో పూజలు నిర్వహించారు. గార్ల పట్టణ ప్రముఖులు మాటేటి వరవరరావు దంపతులు శ్రీగోదాదేవి అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపనకు నడుం బిగించారు. స్థానికంగా విరాళలు సేకరించి అప్పటి ఆలయ అర్చకులైన కాండూరి నరసింహ చార్యులు, భక్తుల సలహా సహకారంతో లక్ష్మీనారాయణస్వామి,భూదేవి, నీలాదేవి, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను తెప్పించి ఆలయంలో ప్రతిష్టించారు. కొంతకాలం తదుపరి శిధిలమవుతున్న ఈ దేవాలయాన్ని పట్టణ వర్తకప్రముఖులు పుల్లఖండం సత్యనారాయణ ఆలయ మండపం కప్పుడు కళ్యాణం, చైత్రశుద్ధి పౌర్ణమినాడు శ్రీలక్ష్మీనా రాయణ స్వామి కళ్యాణం, ఉగాదినాడు పంచాంగ శ్రావణం, ఈశ్రావణమాసంలో గోదాలక్ష్మీకి లక్షలక్ష్మీ కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించడం అనావాయితీ.

**నిత్యవిధి కార్యక్రమాలతో పాటు విశేష కార్యక్రమ వివరాలు:**

కోరుకున్న భక్తులకు కొంగు బంగారమైన శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల17న ఆదివారం ఉదయం 5గం.లకు ధనుర్మాస ఆరంభం, గం8.30ని.లకు హనుమాన్ చాలిసా 41పర్యాయాలు తీర్థప్రసాద వినియోగం. 22న శుక్రవారం ఉదయం గం.8.30ని.లకు హన్‌మాన్‌చాలీసా 108పర్యాయాలు. 23న శనివారం ముక్కోటి ఏకాదశి ఉదయం 5గం.లకు ఉత్తరద్వార దర్శనం, ఉదయం 10గంటలకు విష్ణు సహస్ర నామస్తోత్ర పారాయణ 108 పర్యాయాలు. 24న ఆదివారం ఉదయం10 గంటలకు హరేరామ నామసంకీర్తన, ద్దాదశిపార్వాణ తిర్థప్రసాద వినియోగం. 29న శుక్రవారం ఉదయం10.30ని.లకు గోదాలక్ష్మీ అమ్మవారికి మహిళలచే సామూహిక లక్ష్మీసహాస్రనామ కుంకుమపూజ(కలశపూజ) జనవరి1న సోమవారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఉదయం 9గంటలకు హన్‌మాన్‌చాలీసా 108పర్యాయములు. 7న ఆదివారం ఉదయం11గం.లకు స్వామివారికి, అమ్మవారికి తీరొక్క పూలతో శ్రీపుష్పయాగం. 9న మంగళవారం రాత్రి 6గం.లకు గోదాలక్ష్మీ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో దీపోత్సవం జరుపుతారు. 11వతేది గురువారం నుండి 13వతేది శనివారం వరకు అద్యయనోత్సవములు, 12న శుక్రవారం ఉదయం 11గంటలకు గోదాదేవి అమ్మవారికి కూడారై ఉత్సవం. 108 గంగాళములతో దివ్య పాయస నైవేద్యం జరుపబడును. భక్తిశ్రద్ధలతో 9దశాబ్దాలుగా కొలవడం జరుగుతుందని అర్చకులు తెలిపారు.

## రామక్రిష్టాపూర్‌లో గ్రామంలో విశాదం

### పొలంలో దుక్కిదున్నుతుండగా కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

*నడికూడ,ప్రభాతవార్త:*



ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తుగా కరెంట్ సర్వీస్ వైర్ తెగి ఎరుకల వినయ్ అనే యువకుడి మీద పడి షాక్‌తో మృతి చెందిన ఘటన నడికూడ మండలం రామక్రిష్టాపూర్ గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. స్తానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎరుకల వినయ్ తండ్రి క్రిష్టమూర్తి వయస్సు అందాద 17 రామక్రిష్టాపూర్ గ్రామ శివారులోని వారి సొంత పొలంలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా కరెంట్ ఫోల్ నుండి వెళ్లే సర్వీస్ వైర్ ప్రమాదవశాత్తుగా తెగి వినయ్ మీద పడడంతో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. వినయ్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది.

## చర్లపల్లిలో విజయ్ దివాస్ ర్యాలీ

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండలం చర్లపల్లి ప్రాధమిక పాఠశాల ప్రధాపోద్యాయుడు అచ్చ సుదర్శన్ ఆద్వర్యంలో శనివారం విజయ్ దివాస్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు జాతీయ జెండాలను చేతపట్టుకోని జైజై మాత భారత మాతాకీ జై అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ 1971లో జరిగిన భారత్ పాకిస్తాన్‌కు యుద్ధం 13 రోజులు జరిగింది. డిసెంబర్16 వ తేదీనా పాకిస్తాన్‌పై భారతదేశం విజయం సాదించినందున గుర్తుగా భారతదేశంలో విజయ్ దివాస్ అనే కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విజేందర్, శ్రీదేవి, విద్యావాలంటీర్లు బాబురావు, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, ఐఆర్పి రమేష్, ఆయలు అరుణ, సశీల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

*తొర్రూరు,డిసెంబర్ 16,ప్రభాతవార్త*



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక సమత డిగ్రా కళాశాలో శనివారం నాంచార్ మడూర్ శివారులో రెడ్డి గార్డెన్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా స్థానిక డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో చదువాలని, మనం నిర్ధేశించిన మార్గంలో పయానించాలని దీని వలన ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుక్కోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె,యాదగిరి రెడ్డి, కళాశాల డైరెక్టర్ కె.రాజేందర్ రెడ్డి, ఎ.రాంరెడ్డి, నర్సింహరెడ్డి, కెనర బ్యాంక్ మేనజర్ సహదేవ్ అదేవిధంగా కళాశాల కరస్పాండెంట్ డైరెక్టర రఘునాధరెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఇనుగుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన విజ్ఞాన్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు నోముల నాగేశ్వర్‌రావు ఇటీవల స్వర్గస్తుడు కావడంతో,1984..85 విద్యాసంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్న నాటి స్నేహితులు మృతుడైన స్నేహితుని కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్, గ్రామ సర్పంచ్ రాంమూర్తి, ఎంపిటీసి తమ్మడపల్లి రజిని కుమార్, వార్డు సభ్యులు పరిపాటి రవీందర్ రెడ్డి, నోముల ప్రసాదు, నాల్లం ప్రకాష్‌తోపాటు బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఖానాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారిపేట గ్రామానికి చెందిన ఆబోతు సాంబరాజు(35) నర్సంపేట ప్రాంతంలోని ఓ రైస్‌మిల్లులో హమాలీ పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడని రోజు వారి మాదిరిగానే ఉదయం కూడా హమాలీ పనికని తనకున్న ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మంగళవారిపేట బస్టాండు వద్ద అదేమిల్లులో పని చేస్తున్న యాదమ్మ, భద్రమ్మను కూడా ద్విచక్రవాహనంపై వస్తుండగా బుదరావుపేట రైతువేదిక వద్ద పక్కనే ఉన్న ధాన్యపు రాశులు ఆరబోయగా వాటిపై కప్పిన పట్టాలపై రాళ్లు పెట్టడంతో రాళ్లు ఎక్కి ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కనే ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు కాగా సాంబరాజు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. బండిపై ఉన్న యాదమ్మ, భద్రమ్మలకు తీవ్ర గాయాలు కాగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మృతుడి భార్య మల్లికాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవ్ తెలిపారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని నిర్లక్ష్యంగా రహదారులపై ధాన్యాన్ని ఆరబోసిన రైతులపై చర్యలు తీసుకోవాలని నర్సంపేట మహబూబాబాద్ ప్రధాన రహదారిపై మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించేలా చూడాలని ధర్నాను నిర్వహించడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతుడికి న్యాయం జరిగేలా చూస్తామని ధర్నాను విరమించాలని పోలీసులు కోరడంతో ధర్నాను విరమించారు.

# ఎయిడ్స్ వ్యాదిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**నెక్కొండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ఎయిడ్స్ వ్యాది పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి బాధ్యతాయుతంగా జీవించాలని నెక్కొండ గ్రామ సర్పంచ్ సొంటిరెడ్డి యమున అన్నారు. శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యోదయ హైస్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రన మండలి ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశానుసారం విదాద్యార్థులకు పోస్టర్ మేకింగ్ ముగ్గులు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, వారికి తెలియపరచడం మన బాధ్యత అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఐసిటిసి సూపర్‌వైజర్ ఆడెపు రామకృష్ణ, డీఏపీసీయూ ఫైనాన్స్ డిపెర్ట్మెంట్ కమలాకర్, ప్రాజెక్ట్ మేనేజర్ శాంతరాజ్, కౌన్సిలర్ జే.ఎస్ రాణి, ప్రాజెక్టు ఇంచార్జి రేణుక, పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి చేతుల మీదుగా బాధితులకు చెక్కు అందజేత

**నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ఇటీవల మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన సపావట్ కేవ్లా అటవిజంతువు ఎలుగుబండి దాడిలో మృతిచెందగా ఆ బాధిత కుటుంబానికి అటవీశాఖ ద్వారా అందించే ఐదు లక్షల రూపాయల భీమా చెక్కును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామి ఇచ్చారు. వీరి వెంట అటవీశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతిని కలిసిన వివిధ సంఘాల నాయకులు



**నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వివిధ సంఘాల నాయకులు, వ్యాపారస్తులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందజేయడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యేదొంతి



**నల్లబెల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పాండవుల రాధ శంకరలింగం దంపతుల కుమారుడు మనోజ్ రవళిత వివాహ విందుకు శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన వదూవరులను ఆశీ ర్వదించారు. వీరి వెంట నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయండి: ఎమ్మార్పీఎస్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**

ఢిల్లీలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ.. 28 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని గుర్తు చేస్తూ బీజేపీ ప్రభుత్వంలో 2014లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతామని, చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ మాదిగల న్యాయమైన డిమాండ్లు చిరకాల ఆకాంక్ష నెరవేర్చకుండా చట్టబద్ధ కల్పించకుండా మాదిగలను మోసం చేసే చరిత్ర బీజేపీతోని అన్నారు. ఈనెల 21న జంతర్ మంతర్ వేదికగా మహాధర్నకు మాదిగల పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ముల నగేష్ రాజు, గడిపే ఐలయ్య, వీరస్వామి, అంబాల రాజు, రమేష్, కండ చిరంజీవి, పక్షినూరి సదానందం, కిరణ్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మానవ హక్కులను పరిరక్షించాలి



**నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు మానవ హక్కులను పరిరక్షించుకోవాలని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డా.ఏ.మోహన్ రావు అన్నారు. బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ హక్కుల గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి మానవ హక్కుల ఉల్లంఘన జగరకుండా హక్కుల పరిరక్షణ కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మానవులు అందరికి ఏవిధమైన జాతి, వర్ణ, లింగ, మత, కుల, బాష, జాతీయత వంటి తేడాలు లేకుండా ఎవరికైనా సమానమైన కనీసం 30 మానవ హక్కులు ఉన్నాయని తెలియజేశారు. ప్రతి పౌరుడు హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఇంచార్జి సత్యకుమార్, ఆశ్రమ బాలలు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



**నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

నర్సంపేట డివిజన్‌లోని నల్లబెల్లి మీదుగా ముచ్చింపుల, రంగాపురం ములుగు, రుద్రగూడెం, వయా కొండాపూర్, దుగ్గొండి, మండలంలోని ముద్దునూరు, మైసంపల్లి, తిమ్మంపేట, భూపతిమల్లంపల్లి, బాంజిపేట, చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, కమ్మపల్లి రూట్లో గతంలో బస్సు సౌకర్యం ఉండడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలతో పాటు విద్యార్థులకు రైతులకు సౌకర్యంగా ఉండేది గత ఐదు నెలల నుండి పైరుట్లలో బస్సు సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థులతో పాటు రైతులు ప్రైవేటు వాహనాల్లో వెళ్లే పరిస్థితి నెలకొందని అన్నారు. కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పై రూట్లో బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికులను ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మనోహర్, శ్రీకాంత్, వంశీ, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## అయ్యప్పదేవాలయంలో ప్రత్యేక పూజలు

**నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

స్థానిక పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవంలో 30వ రోజు మహాఅన్నదానంలో సాయంత్రం పడిపూజ దాత పెరుమాండ్ల మానస శ్రీధర్‌రెడ్డి ఉప్పరపల్లి సర్పంచ్ అయ్యప్ప మాలధరించి దివ్య ఏర్పాటు పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సీ.వెంకటేశ్‌శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలుగా కరివెందుల వెంకట్‌రెడ్డి, కమలాదేవి, కందికొండ కుమార్ సునీత, లింగాపురం అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలందరికీ అయ్యప్ప స్వామి ఆశీష్షులు ఉండాలి..

**-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**-అయ్యప్ప స్వాములకు మంత్రి శ్రీధర్‌బాబు భిక్ష ఏర్పాటు**



కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రజలందరికీ అయ్యప్ప స్వామి ఆశీష్షులు ఉండాలని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా కార్యక్రమంలో శ్రీనుబాబు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు భిక్షను చేపించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయా రెడ్డి, చీమల సత్యం, కామిడి వెంకట్ రెడ్డి, అయిలినేని నవీన్ రావు, చీమల వెంకటస్వామి, చీమల రాజు, కొట్టె ప్రభాకర్,ఆత్మకూరి కుమార్ యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అంగోతు సుగుణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ డివిజన్ కార్యదర్శి కదారి విక్రమ్, మేడిపల్లి కిరణ్, కర్ర ఉమాశంకర్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి..

**-మహముత్తారం ఎంపిపి రత్నం సుబద్ర-సదువలి**

మహముత్తారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

దేశ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని మహముత్తారం ఎంపిపి రత్నం సుబద్ర-సదువలి అన్నారు. శనివారం సాయంత్రం 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'లో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి రత్నం సుబద్ర-సదువలి హాజరై మాట్లాడారు. దేశ అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు శక్తివంచనా లేకుండా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరుసూదన్, డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కొమురయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, యంపిఓ యం.శ్రీనివాస్ రావు, బ్యాంక్ మేనేజర్ సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల నాయకుడు మల్క హరికి మాతృవియోగం

**-ఫోన్‌ద్వారా పరామర్శించిన మంద కృష్ణ మాదిగ**



మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి(విహెచ్‌పిఎస్) సీనియర్ నాయకులు మల్క హరి తల్లి మల్క గోపమ్మ మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంథని సామ్యేల్ మాదిగ, మల్హర్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ, మంథని మండల అధ్యక్షులు పొట్ల రమేష్ మాదిగ అంతిమ యాత్రలో పాల్గొని హరి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ ఫోన్ ద్వారా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. త్వరలో ఇంటికి వస్తానని, ధైర్యంగా ఉండాలని తెలియజేసినట్లు ప్రకటించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనుబాబు



మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన బూడిద రాకేష్-సుకన్య వివాహ విందులో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దం క్రాంతి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మండల రాహుల్, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కేసారం చంద్రయ్య, నాయకులు బొబ్బిలి రాజు, పేరాల వెంకటేశ్వరరావు, బండి స్వామి, బండ విష్ణువర్ధన్ రెడ్డి, మేనం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనుబాబు



కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రానికి చెందిన కొండ బ్రహ్మం-లక్ష్మీ వివాహ వేడుకల్లో ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై నూతన దంపతులను ఆశీర్వదింపజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, అజ్మీర శ్రీకాంత్ నాయక్, గద్దం కొమురయ్య, బొడ్డు రాజశేఖర్, ఆత్మకూరి కుమార్ యాదవ్, కుమ్మరి రమేష్, దొంగిరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు..

**-ప్యాక్స్ చైర్మన్ చెప్యాల రామారావు**



మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దుబ్బపేట, ఎడ్లపల్లి, అన్సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం చైర్మన్ చెప్యాల రామారావు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు దళారులను నమ్మి పోసపోవద్దని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో మల్లారం ఎంపిటీసీ అవిరేనేని ప్రకాష్ రావు, అన్సాన్‌పల్లి సర్పంచ్ జగన్‌నాయక్, ఎడ్లపల్లి ఉపసర్పంచ్ తోట రాజేశ్వరరావు, పిఏసిఎస్ డైరెక్టర్‌లు సుంకు రామన్న, బానోతు సర్వ నాయక్, మండల నాయకులు జంగిడి శ్రీనివాస్, దబ్బేట నగేష్, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పంతకాని శ్రీనివాస్



కాళేశ్వరం(మహదేవపూర్), డిసెంబర్ 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన పంతకాని శ్రీనివాస్‌ను బిసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు గండి చెరువు వెంకన్న గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియమకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు గండి చెరువు వెంకన్న గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందని పంతకాని శ్రీనివాస్ అన్నారు. బిసీ సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని, బిసీ కులాల ఐక్యత కోసం, బిసీల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమానికి, అభ్యున్నతికి తనవంతుగా కృషి చేస్తానని పంతకాని శ్రీనివాస్ అన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య



మల్హర్‌రావు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన గౌరిశెట్టి సంతోష్ కుమార్(30) అనే యువకుడు మెదక్ పట్టణంలోని ఓ లాడ్జీలో పురుగుల మందుత ఆగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో ఉంటున్న సంతోష్ కుమార్ శుక్రవారం మెదక్ పట్టణంలోని లాడ్జీలో గది అద్దెకు తీసుకున్నాడు. ఉదయం 11గంటలు దాటినా గానీ గది తలుపులు పగలగొట్టి చూడగా పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న సంతోష్‌ను హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. సంతోష్‌కు గతంలో వివాహం జరుగగా భార్యకు విడాకులు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా మృతుడు మళ్లీ వివాహానికి సిద్ధం కాగా అందులో తలెత్తిన వివాదమే మృతికి కారణంగా తెలుస్తోంది. కాగా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు.

# అంతా ఆర్డీవోనే.. మాకు సంబంధం లేదు

**-తహసిల్దార్, సిబ్బంది**
**-డెత్, ఫ్యామిలీ, కుల ఆదాయం సర్టిఫికేట్‌ల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపాటు**

ప్రభాతవార్త, ఎల్కతుర్తి :
మండల కేంద్రంలో పనిచేస్తున్న తహసిల్దార్ సిబ్బంది పనితీరుపై ప్రజలు మండిపడుతున్నారు. వివరాలలోకి వెళితే స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వివిధ రకాలైన సర్టిఫికేట్‌లకు వెళితే సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారు. వారు పనిచేయడంలో నిర్లక్ష్య వైఖరి చేస్తున్నట్లు రైతులు ఆరోపణలు చేస్తున్నారు కార్యాలయంలో డెత్ సర్టిఫికేట్, ఫ్యామిటీ మెంబర్ సర్టిఫికేట్ మొదలుకొని సర్టిఫికెట్ల కోసం ఏళ్ళు గడిచినా సర్టిఫికేట్లు అందడం లేదని, ఇదేమి అని అడిగితే ప్రజలపై దురుసుగా సిబ్బంది ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కార్యాలయంలో కేవలం భూమి రిజిస్ట్రేషన్‌ల కోసం పనిచేస్తుందని ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను పదోన్నతులు ఏర్పాటు చేయడం క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించడంలో విఫలం చెందారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో నిర్లక్ష్య వైఖరి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వం 19వ జీవో వీఆర్‌ఏ, వీఆర్‌వోలను



జూనియర్ అసిస్టెంట్‌లు ఏర్పాటు చేయగా పనులు చేయడంలో జాప్యం చేస్తున్నారని, అలాగే ధరణిలో మార్పు చేర్పు చేయకపోవడం ప్రజలు 10 గుంటలు, 20 గంటలు భూములు కోల్పోయే పరిస్థితి కనిపిస్తున్నాయని, ఇప్పటికైనా రారాష్ట్ర ప్రభుత్వం, తహసిల్దార్ కార్యాలయాలపై దృష్టి సారించి వివిధ రకాలైన సర్టిఫికేట్‌లను ఎప్పటికప్పుడు పంపిణీ చేసే విదంగా సంబంధిత అధికారులు చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# నిర్లక్ష్యానికి గురవుతున్న కొత్తకొండ

**-బస్టాండ్ భవనం లేకపోవడం**
**-నిరంతరం వేలాది భక్తులు తరలిరావడం ప్రత్యేకత**


భీమదేవరపల్లి ప్రభాతవార్త:
తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయం ఉండడం కొత్తకొండ ప్రత్యేకత. కాకతీయుల కాలంలో వీరభద్రుడి పురాతన దేవాలయం నిర్మించడం జరిగింది. కోరికలు తీర్చే కోర మీసాల దేవుడిగా కొలుస్తూ వేలాదిమంది భక్తులు సంవత్సరం పాటు నిరంతరం దర్శనమిస్తుంటారు. కానీ వారంలో ప్రతి సోమవారం దర్శించుకోవడం వల్ల కోరికలు నిర్వాహకతాయని కోరికలు నెరవేరిన భక్తులు ప్రత్యేక పూజలు జరిపి దర్శించుకుంటారు. సంక్రాంతి పర్వదినాన నెలరోజులపాటు హైదరాబాద్ నిజాంబాద్, ఆదిలాబాద్, సిద్దిపేట్, జనగాం, కరీంనగర్ వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఎడ్ల బండ్ల ద్వారా ఈ ప్రాంత భక్తులు తరలి వస్తుంటారు. కొత్తకొండ వీరభద్రుడు దేవస్థానంకు భక్తుల సౌకర్యార్థం శాశ్వతమైన బస్టాండ్ లేకపోవడం నిర్లక్ష్యానికి గురైందని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణ



ికుల సౌకర్యార్థం వాతావరణ పరిస్థితులను అనుకూలంగా ఉండేందుకు వర్షానికి ఎండకు చలికి నీడ కోసం రక్షణగా బస్టాండు ఆవశ్యక ‍మైనంది ఈ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొత్తకొండ దేవస్థాన ప్రాంగణంలో సౌకర్యాల కల్పించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# ఆర్థిక,సామాజిక ప్రజాస్వామ్యమే నిజమైన ప్రజాస్వామ్యం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :
రాజకీయ ప్రజాస్వామ్యంతోపాటు ఆర్థిక,సామాజిక ప్రజాస్వామ్యమే నిజమైన ప్రజాస్వామ్యం అని విశ్రాంత చరిత్ర విభాగ అధ్యాపకులు, మానవ హక్కుల కార్యకర్త అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు ఎ.చంద్రశేఖర్ అన్నారు. కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ కె.బాలగోపాల్ 13వ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో మానవ హక్కులు ప్రజాస్వామ్యం అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేస్తూ ప్రజాస్వామ్యం ఒక జీవన విధానం అన్నారు. చట్టం ఆచరణలో కావాలని అన్నారు. అటవీ సంపదపై సాధికారిత, వైవిద్యత కాపాడాలని అన్నారు. ఆదివాసిల ఉనికి వెళ్లిపోతుందని




అన్నారు. ఆదివాసిలు ప్రజాస్వామ్యంలో అంతర్భాగం అన్నారు. అటవీ సంరక్షణ సవరణ చట్టం సంరక్షణ చట్ట కాదన్నారు. కార్పోరేట్ రంగానికి ఇవ్వడానికి వెసలుబాటు కల్పిస్తుందని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో చాలా లోపాలు ఉన్నాయన్నారు. సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య జి.హరగోపాల్ మాట్లాడుతూ పర్స్పెక్టివ్ సంస్థ జరుపు కార్యక్రమాలు వివరించారు. డాక్టర్ బాలగోపాల్ పుస్తకాలు బహుళ జనాదరణ పొందినవని, చదవడం జీవితంలో భాగం కావాలన్నారు. నిరంతరం విద్యార్థిగా ఉండాలని అన్నారు. జీవితం విలువైనది అని, మల్టీ డిస్సిప్లిన్ అప్రోచ్ అవసరం అన్నారు. న్యాక్ మాజీ సంచాలకులు ఆచార్య వీఎస్.ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బాలగోపాల్ నోబెల్ మాన్ అన్నారు. సభ అధ్యక్షులు వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ గొప్ప మానవతా వాధి డాక్టర్ కె.బాలగోపాల్ నేటి విద్యార్థులు ఆయన చరిత్రను తెలుసుకోవడం ఆవశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ బాలగోపాల్ సతీమణి డాక్టర్ వసంతలక్ష్మీతోపాటు జి.జ్యోతి, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**-బీఎమ్ఎస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఆడగాని జనార్ధన్‌రావు**



పరకాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త
మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి బిఎమ్ఎస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఆడగాని జనార్ధన్ రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసి బస్సుల్లో మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత పథకాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం వల్ల నష్ట పోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఆటో మీటర్ల చార్జీలు పెంచారని పదేళ్లుగా ఉన్న ప్రభుత్వం ఆటో డ్రైవర్లను పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న ఏడు లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచాయని తెలి పారు. కర్ణాటక రాష్ట్రంలో మాది రిగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల కుటుంబాలకు స్వయం ఉపాధి పథకాలు అందించాలని కోరారు. ఆటో, జీపుల ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న అనేక మంది ఆటో టాక్సీ జీపుల డ్రైవర్లు ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఆటో టాక్సి జీపుల డ్రైవర్ల దయనీయ పరిస్థితికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబాల పరిస్థితి రోడ్డున పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదకరమైన పరిస్థితి నెలకొందని మార్పు కోసం టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు పట్టం కట్టిన దరిమిలా ఆటో డ్రైవర్ల దయనీయ పరిస్థితిని చక్కదిద్దడం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో ఇదొక ఉద్యమంగా మారక ముందే ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని అడగాని జన్దాన్‌రావు కోరారు.




# ఎన్ఈఎస్ఏ ఫెల్లోషిప్‌కు ఎంపికైన ఆచార్య సమ్మయ్య



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్శిటీ జువాలజీ విభాగానికి చెందిన ఆచార్య చింతల సమ్మయ్య నేషనల్ ఎన్విరాన్‌మెంట్ సైన్స్ అకాడమి 2023 ఫెల్లోషిప్‌ను సీఎస్ఐఆర్ నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లక్నోలో శుక్రవారం అందుకున్నారు. ఆచార్య సమ్మయ్యను పలువురు అధ్యాపకులు, స్కాలర్లు అభినందించారు.

# ఇంటర్‌వర్శిటీ పోటీలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :
హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ రెండవ సంవత్సరం చదువుతున్న సయ్యద్ ముబీన్, బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న రెహానా విద్యార్థులు కాకతీయ విశ్వవిద్యాలయం తరుపున చండీగడ్ విశ్వవిద్యాలయంలో జరిగిన సౌత్ వెస్ట్‌జోన్ ఇంటర్ వర్సిటీ రెజ్లింగ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా యూనివర్శిటీ పోటీలకు ఎంపికయ్యారని యూనివర్శిటీకి, కళాశాలకు మంచి పేరు తీసుకవచ్చారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య శనివారం తన చాంబర్‌లో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎటీబీటీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ హాకీ జట్టుకు విద్యార్థుల ఎంపిక



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :
నయీమ్ నగర్‌లోని హాకీ క్లబ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లా హాకీ జట్టుకు డి.శ్రీకృష్ణ, పార్థిక్ ధావన్ ధనుష్, ఠాగూర్ అనే ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరని హాకీ క్లబ్ నిర్వాహకులు అభినందించారు.

# వెనుకబడిన వర్గాలకు అవకాశం కల్పించాలి



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 16 ప్రభాతవార్త :
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు అవకాశం కల్పించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ కేసీఆర్ మంత్రివర్గంలో నలుగురు బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించారరని, మీ మంత్రివర్గంలో కూడా బీసీలకు ఇప్పటికే ఇద్దరికి మంత్రులుగా అవకాశం కల్పించారు కాబట్టి మంత్రివర్గ విస్తరణలో ఎంబీసీలైన రజక సామాజిక వర్గానికి చెందిన ఈర్లపల్లి శంకర్‌కు బొందిలి సామాజిక వర్గానికి చెందిన మఖాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కు అవకాశం కల్పించడం ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంబీసీ కార్పోరేషన్ ఏర్పాటుచేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఒక్కరూపాయి కూడా ఖర్చుచేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంబీసీలకు ఆర్థికంగా అధికారంలో అన్యాయం జరిగిందని, సీఎం రేవంత్‌రెడ్డి అయినా ఎంబీసీలకు సరైన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు నరేందర్, శృంగారపు వినయ్, చారి, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీక్కతోనే ములుగు అభివృద్ధి

**సీతక్క మంత్రి కావడం పేద ప్రజల అదృష్టం**
**కరోనా సమయంలో మధర్ థెరిస్సాగా నిలిచింది**
**బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టింది**
**కాంగ్రెస్ పాలన లోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి**
**ఆరు గ్యారంటీ స్కీములు అమలు చేయడం హర్షణీయం**
**కిసాన్ సెల్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి**
**వెంకటాపూర్ మండల ఎంపీటీసీ I జంగిలి శ్రీలత**



**వెంకటాపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన ఎన్నికలో భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన డా. దనసరి అనసూయ సీతక్క పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కావడం ములుగు జిల్లా ప్రజల అదృష్టమని ములుగు జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు జంగిలి రవి, వెంకటాపూర్ మండల ఎంపీటీసీ 1 జంగిలి శ్రీలత అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో వారు ప్రభాతవార్త విలేకరితో మాటా ్లడుతూ చదువుకునే రోజుల్లోనే ఉద్యమ బాట పట్టి పేదల పక్షాన ప్రాణాలకు తెగించి పోరాటం చేసిన సీతక్కకు పేద ప్రజలంటే ప్రాణమని వారు తెలిపారు. సీతక్క రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ములుగు కు రావడాన్ని ప్రతి ఒక్కరు హృద యపూర్వకంగా స్వాగతించాల్సి న విషయమని వారు అన్నారు. ఇన్నేళ్లుగా కేసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని, మాటల ప్రభుత్వంగా కేసిఆర్ పాలనలో ప్రజలకు అర్థమయ్యిందని, అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వారు పేర్కొన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందని, సీతక్క ఆధ్వర్యంలో ములుగు అభివృద్ధి పథంలో నడుస్తుందని వారన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు నానా అవస్థలు పడ్డారని. ప్రధానంగా రైతులు, నిరుపేద ప్రజలు, నిరుద్యోగులు, విద్యార్థులకు ఒరిగింది ఏమీ లేదని వారు ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు పార్టీకి నష్టం జరుగుతదని తెలిసినా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియమ్మ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని వారు తెలిపారు. ములుగు ఎమ్మెల్యేగా సీతక్క ప్రతి పక్షంలో తనవంతు పాత్ర పోషించి కేసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు చేశారని అన్నారు. ప్రజా నాయకురాలని, నిస్వార్థంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన నాయకురాలని వారు కొనియాడారు. ములుగు ప్రాంతం అన్ని రకాలుగా వెనుకబడిందని, ప్రత్యేక రాష్ట్రంలో నైనా అభివృద్ధి చెందుతుందని అనుకుంటే అభివృద్ధి కాలేదని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయకపోవడం, నిరుద్యోగులకు ఉపాధి లేకపోవడం, రైతు ఆత్మహత్యలు వంటి సమస్యలతో రాష్ట్రం అల్లకల్లోలం అయిందని జంగిలి రవి, జంగిలి శ్రీలత అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీములను ఒక్కటొక్కటి అమలు చేయడం హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. కరోనా సమయంలో ములుగు జిల్లాలో ఆదివాసీ గిరిజనులు, నిరుపేదలు, అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులు పడుకుండా ఉండేందుకు మంత్రి సీతక్క నెత్తిన నిత్యావసర వస్తువులు మూటలు పెట్టుకొని వాగులు వంకలు దాటుతూ, కొండలు కోనలు ఎక్కుతూ ప్రజల వద్దకెళ్లి సరుకులు, దుస్తులు అందజేసి ఆదుకుందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ర ంతో పాటు ములుగు జిల్లాలో మంత్రి సీతక్క, సిఎం రేవంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రజలు కోరుకునే పాలనలో అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**దళారులను ఆశ్రయించి మోసపోవద్దు**
**కొనుగోలు కేంద్రాలలోనే గిట్టుబాటు ధర**
**ఏ గ్రేడుకు రూ. 2203లు, బి గ్రేడుకు 2183లు**
**ములుగు పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి**



**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు ప్రాథమిక వ్యవసాయ సహకారం కేంద్రం చైర్మన్ బొక్క సత్తిరెడ్డి అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, చైర్మన్ సత్తిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం పరిధిలోని రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని పేర్కొన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి గిట్టు బాటు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడు ధాన్యం క్వింటాలకు రూ. 2203 లు, బి గ్రేడు ధాన్యం క్వింటాలకు రూ. 2183 లు చెల్లిస్తామని, ధాన్యం కొనుగోలు తరువాత వీలైనంత త్వరలో రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు, డైరెక్టర్లు వేల్పూరి సత్యనారాయణ రావు, ముస్కుల రమేష్, సీఈఓ తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## దృవపత్రాలు లేకపోతే చర్యలు తప్పవు

**ఎస్సైరేఖ అశోక్**



**వెంకటాపురం(నూగూరు), డిశంబర్16,ప్రభాతవార్త:** మండల పరిధిలో వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అని విధిగా వాహనదారులు వాటిని పాటించకోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటాము అన్నారు ఇందులో భాగంగా శనివారం నాడు మండల కేంద్రంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు అతివేగంగా వాహనాలు నడుపుతున్న,నెంబర్‌ప్లేట్ లేకుండా సరైనదృవపత్రాలు లేని పదిహేను ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకోని కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రిజిస్రేషన్ చేసుకోని నెంబర్ పోందాలని అలాగే వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్,ఇన్స్ రెన్స్ ,హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని అలాగే చిన్న పిల్లలకి వాహనాలు ఇస్తే తల్లి దండ్రులపై కేసులు నమోదు చేస్తాం అని కిరాయికి తిరిగే వాహనాలు తప్పనిసరిగా ఎల్లో నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని ఇటువంటి నిబంధనలు పాటించని వాహనాలు, వాహనదా రులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.ఈకార్యక్రమంలో అయనతోపాటు స్దానిక పోలీస్‌సిబ్బంది పాల్గోన్నారు.

## అసెంబ్లీ తీర్మాణం రద్దు చేయాలి

**జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**



**వెంకటాపురం(నూగూరు), డిశంబర్16,ప్రభాతవార్త:** ఇతర కులాలను ఎస్టీ జాబితాలో కలిపేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అసెంబ్లీ తీర్మాణం రద్దు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు. శనివారం నాడు మండల కేంద్రంలో ఎర్పా టు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంకి అయన ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో ఓటు బ్యాంక్ కోసం లాంబాడిలను ఎస్టీ జాబితాలో చేర్చి అదివాసీలకి అన్యాయం చేయగా ఇది ఇలా ఉండగా గత ప్రభుత్వం 11 గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో కలపాలంటు తీర్మాణం చేశారు అని అప్పుడు సభలో ఉండి కూడా అదివాసీ ఎమ్మెల్యేలు నోరుమెదపకపోవడం విడ్డూరంగా ఉంది అని ఇప్పటికే ఇతర కులాలను ఎస్టీల్లో కలపడంతో ఇబ్బందులు ఎదుర్కోంటున్న తరుణంలో మళ్ళి ఇటువంటి చర్యలకి పూనుకోవడం అదివాసీలకి నష్టం కలిగిస్తుంది అన్నారు ఈకుట్రని తోలగించేందుకు అదివాసీ ఎమ్మెల్యేలు పనిచేసి తీర్మాణం రద్దుచేసేందుకు కృషి చేయాలన్నారు. అయనతోపాటు జిల్లా కార్య నిర్వ హణ అద్యక్షుడు పూనెం ప్రతాప్,జిల్లా ప్రదానకార్యదర్శి కంతి వెంకటకృష్ణ పాల్గోన్నారు.

# గిరిజన యూనివర్శిటీ స్థలాన్ని పరిశీలించిన

**వైస్ చాన్సలర్ అభిషేక్ కుమార్,**
**రిజిస్ట్రార్ బి.జె రావు**

**ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం సమీపంలో గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన స్థలాన్ని హైదరాబాద్ గిరిజన యూనివర్సిటీ నుండి విచ్చేసిన దేవేష్ నిగమ్, రిజిస్ట్రార్ బి.జె. రావు, ఉప కులపతి అభిషేక్ కుమార్, డిప్యూటి రిజిస్ట్రార్ ఎస్టేట్ లకు ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణు గోపాల్‌లు శనివారం సందర్శించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన చాంబర్ లో హైదరాబాద్ యూనివర్సిటీ నుండి విచ్చేసిన దివేష్ నిగమ్, రిజిస్ట్రార్ జిల్లా కు కేటాయించిన యూనివర్సిటీ వివరాలను తెలియపరిచారు. అనంతరం యూనివర్సిటీ ఏర్పాటుకు తాత్కాలిక తరగతుల నిర వ్వహణ కోసం ములుగు మండలంలోని జాకారంలోని వైటిసి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, డిటిడిఓ దేశిరాం, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో పనిచేయించే వారిపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి**



**వెంకటాపురం(నూగూరు), డిశంబర్16,ప్రభాతవార్త:** విద్యారంగంలో సమస్యలు పరిష్కరించేందుకు ఎస్ఎఫ్ఐ అద్వర్యలో శనివారం నాడు మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలను ప్రత్యేక సర్వే కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి టిఎల్ రవి హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈకార్యక్రమంలో విద్యార్ధులు స్దానికంగా ఎదుర్కోంటున్న సమస్యలును గుర్తించాం అన్ని చాలా పాఠశాలల్లో మౌళిక వసదులు లేకపోవడంతో విద్యార్ధులు సమస్యలు ఎదురౌదుంతి అని అలాగే మండల పరిధిలోని రంగరాజపురం కాలనీ, కోండాపురం, చితుతపల్లిలో ఉన్న పాఠశాలల్లో అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్ధులతో పనులు చేపిస్తున్నారు అని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు లేకుంటే ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో విద్యార్ధుల సమస్యపై, పనిచేపిస్తున్న ఉపాద్యాయులపై చర్యల కోరకు విద్యార్ధులతో కలిసి అందోళన చేపతాం అన్నారు ఈకార్యక్రమంలో నాయకులు అశోక్,వంశీ,రాజేష్ తదితరులు, పాల్గోన్నారు.

# మండల కేంద్రం మద్యం షాపు మతలబు ఏంటో..?

-తాడ్వాయిలో ఉన్నదాన్ని కొందరు వ్యక్తులు మేడారంలో పెట్టడం ఏంటి

-మద్యం షాపు యజమానుల ముడుపులకు అమ్ముడుపోయిన ఎక్సైజ్ అధికారులు ?

-ఆందోళన చెందుతున్న మందుబాబులు, చిన్నషాపులు, ప్రయాణికులు



మేడారం, ప్రభాతవార్త : మండల కేంద్రానికి రావాల్సిన మద్యం షాపు మతలబు ఏమిటో అని పలు గ్రామాల ప్రజలు ఎక్సైజ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా తాడ్వాయికి చెందిన మద్యం షాపును లైసెన్స్ ఉన్నప్పటికి కొందరు వ్యక్తులు మేడారం తరలించకపోవడం ఏ మాత్రం బాగలేదని అంటు న్నారు. తాడ్వాయిలోని యూత్ సభ్యులు విలేకర్లతో మాట్లాడుతూ .. రెండు సంవత్సరాల కాలంగా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఈ సారి మాత్రం కొందరు స్వార్థ పరులు వాళ్ళ స్వప్రయోజనాల కోసం మద్యం షాపులు మేడారానికి తరలించడం, మద్యం అమ్ముకాలతో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. రెండు నెలల్లో మేడారం జాతర వస్తున్నందున ఈ క్రమంలోనే కన్నేసిన మద్యం వ్యాపారులు కుమ్మక్కై తాడ్వాయి షాపును తరలించడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ఎక్సైజ్ అధికారులు మద్యం యజమానులకు అమ్ముడుపోయి మౌనంగా ఉన్నారని విమర్శించారు. తాడ్వాయిలో మద్యం షాపు ఉన్నట్లయితే ప్రయాణికులకు స్థానిక గ్రామస్తులకు అందుబాటులో ఉండేదన్నారు. ఎక్సైజ్ అధికారుల పుణ్యమే అయ్యి ఉంటుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు తాడ్వాయిలో ఉన్నటువంటి షాపును తిరిగి నెలకొల్పాలని కోరుతున్నారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## టిఎన్‌జివోస్ ఏటూర్‌నాగారం యూనిట్ ఎన్నిక



ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త: స్థానిక ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో టిఎన్‌జివోస్ ఏటూర్‌నాగారం యూనిట్ ఎన్నిక శనివారం జరిగింది. టిఎన్‌జివోస్ ములుగు జిల్లా కార్యదర్శి పోలు రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏటూర్‌నగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల యూనిట్ అధ్యక్షులుగా ముసుకు అనీల్ కుమార్, కార్యదర్శిగా అశోక్, ఉపాధ్యక్షులుగా మునీన్ కుమార్, జాయింట్ సెక్రటరీగా శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. రజిత, పబ్లిసిటీ సెక్రటరీగా రేణుక, ఈసి మెంబర్లుగా కె. భిక్షపతి, రియాజ్ ఖాన్, భాను ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వరరావు, కోశాధికారి భూక్యా లాలు నాయక్, మహిళా అధ్యక్షురాలు చైతన్య, ప్రదీప్, సురేష్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు సేవ కేంద్రం లేక ప్రజల అవస్థలు

-ఆధార్ నమోదు కొరకు పక్క మండలాలకు వెళ్తున్న ప్రజలు

-మండల కేంద్రంలో ఆధార్ నమోదు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



కన్నాయిగూడెం ప్రభాతవార్త: కన్నాయిగూడెం మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో మండల ప్రజలు పక్క మండలలైన మంగపేట మండలానికి వెళ్లి ఆధార్ కార్డు నమోదు చేసుకుంటున్న పరిస్థితి మండలంలో నెలకొంది. ఆధార్ కార్డు నమోదు చేసుకోవడానికి దూర ప్రాంతానికి ప్రయాణి ంచడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కన్నాయిగూడెం మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో ఆధార్ నమోదు సేవా కేంద్రం అప్పటి కలెక్టర్ చొరవతో ఏర్పాటు చేశారు. కానీ అధికారుల పర్యవేక్షణ లోపమో లేదా ఆధార్ నమోదు సేవా కేంద్రం నిర్వాహకుని నిర్లక్ష్యమో కానీ ఆధార్ నమోదు సేవా కేంద్రముం కన్నాయిగూడెం మండలం నుండి తొలగించారు. అప్పటినుండి మండల ప్రజలు ఆధార్ కార్డు నమోదు కొరకు సుదూర ప్రాంతాలకు పని కట్టుకొని కుటుంబ సభ్యులు వెళ్తున్నారు. ఉమ్మడి ఏటూరునాగారం మండలంగా ఉన్నప్పుడు ఆధార్ కార్డుల నమోదులో చాలా తప్పులు నమోదు అయినాయని, దీనితో కన్నాయిగూడెం ప్రత్యేక మండలంగా ఏర్పడిన తర్వాత తప్పనిసరిగా కన్నాయిగూడెం మండలం, ములుగు జిల్లాగా ఆధార్ కార్డు నమోదు చేసుకోవలసిన అవసరం మండల ప్రజలకు ఉంది. దీంతోపాటు గత ఆధార్ కార్డు నిర్వాహకులు పుట్టిన తేదీ, చిరునామా, ఇంటి నెంర్లు, ఇతరత్రా తప్పుగా నమోదు చేయడం వలన మళ్లీ ఆధార్ కార్డు నమోదు తప్పనిసరిగా సరి చేసుకోవలసిన అవసరం ఉంది. మండలంలోని పలు గ్రామాల్లో చాలా మంది ప్రజలు ఆధార్ కార్డు నమోదు సరి చేసుకునేందుకు మంగపేట, కమలాపురం లాంటి ప్రాంతాలకు వెళుతున్నారు. ఈ ఆధార్ కార్డు సేవ కేంద్రం సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఏజెన్సీ కన్నాయిగూడెం మండలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ములుగు ఎమ్మెల్యే, పంచాయతీరాజ్ శిశు మహిళ క్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని మళ్లీ కన్నాయిగూడెం మండల కేంద్రంలో శాశ్వతంగా ఆధార్ నమోదు సేవా కేంద్రాన్ని పరిష్కారం చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## వెంకటాపూర్ పీహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా ఎయిడ్స్

లెప్రసీ, క్షయ నియంత్రణాధికారి డా. పోరిక రవీందర్



వెంకటాపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త : ములుగు జిల్లా ఎయిడ్స్, లెప్రసీ, క్షయ వ్యాధి నియంత్రణాధికారి డా. పోరిక రవీందర్ శనివారం వెంకటాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్థులకు ప్రతి నెల మెడిసిన్ అందించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు, రోగుల నుండి నాణ్యమైన తెమడ శాంపిల్స్ సేకరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వ్యాధి గ్రస్తుల పట్ల ఆరోగ్య సిబ్బంది ప్రేమగా వ్యవహరించాలని, ఎయిడ్స్, లెప్రసీ, క్షయ వ్యాధి రహిత సమాజంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు.

# తెలంగాణలో జరిగే గిరిజన ప్రజావాణిలో తుడుందెబ్బ నాయకులు హాజరుకావాలి

-తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్



ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 జిల్లాల తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులకు జిల్లా కమిటీ సభ్యులకు తెలియజేయునది రాష్ట్రంలో ఉట్నూర్, ఏటూరునాగారం, భద్రాచలం, మన్ననూరు జిల్లాల్లో ఉన్న ఐటీడీఏ కేంద్రంలో మాడ కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ నిర్వహించే ప్రజా వాణి, గ్రీవెన్స్ డేకి హాజరుకావాలని, ఆదివాసీ రైతులు, నిరుద్యోగులు, మహిళా విద్యార్థులు, ఉద్యోగులు ఆదివాసి ప్రజా సమస్యలు, అధికారుల ద్వారా పరిష్కారం కొరకు పని చేయాలని, అదేవిధంగా రాష్ట్ర కమిటీ సహకారం కూడా తీసుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివాసీ ప్రజలు, సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, విద్య రంగంలో అభివృద్ధి కొరకు సంఘాలుగా మనం కృషి చేయాలని ఉమ్మడిగా సమిష్టి నిర్ణయాలతో ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు సాధన కోసం పని చేయాలని, రిజర్వేషన్ ఫలాలు, జల్, జంగేల్, జమీన్ పరిరక్షణ మన అందరి బాధ్యత అని గుర్తుచేస్తున్నామన్నారు. సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ద్వారా రాష్ట్రంలో కోఆర్డినేషన్‌తో ముందుకుపోదము అని తెలిపారు.

# నేడు ములుగుకు మంత్రి డా. సీతక్క రాక

ములుగులో భారీగా వెలిసిన స్వాగత ఫ్లెక్సీలు

గట్టమ్మ, మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనం

మేడారం జాతరపై అధికారులతో రివ్యూ సమావేశం



ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : ములుగు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి సిఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతుల చేపట్టి ప్రమాణీ స్వీకారం చేసిన డా. దనసరి అనసూయ సీతక్క మొదటి సారిగా ములుగుకు వస్తుండటంతో కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో సంతోషం నెలకొంది. ఉదయం 6 గంటలకు బయలుదేరి 9 గంటలకు ములుగు మండలం మహ్మద్ గౌస్ పల్లె గ్రామానికి చేరుకోనుంది. ములుగు నియోజకవర్గంలో మహ్మద్ గౌస్ పల్లె నుండి మల్లంపల్లి, జాకారం, గట్టమ్మ తల్లిని దర్శనం చేసుకొని ములుగు పట్టణం మీదుగా జంగాలపల్లి, జవహర్ నగర్, చల్వాయి, గోవిందరావుపేట, పస్రా, తాడ్వాయిల మీదుగా మధ్యాహ్నం 1.30 గంటలకు మేడారం చేరుకొని సమ్మక్క సారలమ్మ లను దర్శించుకొని, అధికారులతో మేడారం జాతరై రివ్యూ మీటింగ్ పెట్టనున్నారు. అనంతరం సాయ ంత్రం 6 గంటలకు తిరుగు ప్రయాణం ద్వారా రాత్రి 7.30 నిమిషాలకు ములుగు క్యాంపు కార్యాలయానికి చేరుకోంటుంది. సోమవారం ఉదయం 8 గంటలకు రామప్ప దేవాలయానికి వెళ్లి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకొని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.గ్రామం నుండి ప్రారంభమవుతు న్నందున కా ంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, రియాజ్ మీర్జా, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల భిక్షపతి, కాంగ్రేస్ పార్టీ ముఖ్య నాయకు లతో పాటు పలువురు నాయకులు, అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో ఛైర్మన్‌లు, అనుబంధ సంఘాలు భారీ సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాగా మంత్రి హోదాలో సీతక్క మొదటి సారిగా ములుగుకు వస్తున్నందు ములుగు ఎస్పీ గౌస్ ఆలం పర్యవేక్షణలో ములుగు డీఎస్పీ, సిఐలు, ఎస్సైలు భారీ బందో బస్తు నిర్వహించనున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి

నెక్కొండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన దుబ్బ నాగరాజు కుమార్తె స్మిలిత– నితిన్ వివాహానికి మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు గన్ను కృష్ణ, గోపగాని శ్రీకాంత్, పొట్టల సుదర్శన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీలకు, గిరిజనులకు కష్టపడే తత్వం ఉంది

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్,డిసెంబర్16,ప్రభాతవార్త




రాష్ట్రంలో ఆదివాసీలకు, గిరిజనులకు కష్టపడే తత్వం ఉందని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. శనివారం గిరిజన ఉద్యోగ, ప్రజావిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన గిరిజన ఎమ్మె ల్యేలు, మంత్రులకు హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహబూ బాబాద్ నియోకవర్గ గిరిజన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మురళినాయక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయ నున్నారని ఆదివాసి గిరిజనులు కష్టపడి చదు వాలని సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచి ంచారు. ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వం వలన ఒక తరం వెనుకబడిందని కాంగ్రెస్ హయా ంలో ప్రతి ఒక్క విద్యార్థికి, నిరు ద్యోగికి న్యాయం జరుగు తుందన్నారు. అతి త్వరలో మెగా డిఎస్సి, గ్రూప్ 2,3,4 పరీక్షల నోటిఫికేషన్‌లు ఇచ్చి పరీక్షలు నిర్వహించ నున్న ందున ప్రతి ఒక్కరు రాత్రింబవళ్లు కష్టపడి చదివి ఉన్నతస్థాయి చేరుకొని మీ తల్లిదండ్రులకు, జిల్లాకు, చదువు నేర్పిన గురువులకు, పేరు తీసుకరావాలని కోరారు. అనంతరం గిరిజన తెగలతో నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు అల రించాయి.

# శిథిలమైన డ్రైనేజీలే సైడు కాల్వలు!

**- పదేళ్లలో పట్టించుకున్నోడు లేదు**

**- ఇది పరకాల పురపాలక తీరు!**

పరకాల- ప్రభాతవార్త:



పరకాల గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్నప్పుడు నిర్మించిన సైడు కాల్వలు శిథిలమై పోయాయి. టిడిపి పాలనలో, బిఆర్ఎస్ పాలనలోనూ రెండు ప్యాయాలు రాజ్యమేలిన నాయకులు చేసిందేమీలేదని స్థానికులు ఆరోప ిస్తున్నారు. పురపాలకంగా ఉన్నతిని సాధించిన పరకాల పట్టణం మురికి కూపంగా మారింది. పురపాలకులు రెండు పర్యాయాలుగా సైడు కాల్వలు నిర్మాణం ఒక్క రాయి కూడా పొందించిన దాఖలాలు లేవని అంటున్నారు. బినామీ పేర్లతో వేసిన సీసీ రోడ్లు రెండేళ్లకే శిథిలమైపోయాయి. ఆసిసి రోడ్లు వేయడానికి ముందే సైడు కాల్వలు నిర్మించాల్సి ఉందన్న విషయాన్ని విస్మరించాడు. డ్రైనేజీలలో నీరు పాలక ఆయా ఇండ్ల ముందే మురికి చెత్తను పురపాలక సిబ్బంది ఎత్తివేయడం విశేషం. దీంతో దోమలు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సీజనబుల్ వ్యాధులకు గురి చేస్తున్నాయని జనం చెబుతున్నారు. అలా ఇండ్ల ముందు వేసిన బురదకుప్పలను తొలగించడంలో పురపాలక సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని కమీషనర్‌కు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అతను కేవలం ఒక రబ్బర్ స్టాంప్‌గానే మిగిలిపోయాడని గతంలో విపక్షాలు ఆరోపణలు చేశాయి.

**డ్రైనేజీలను పునరుద్ధరించాలి....**

పరకాల పట్టణంలోని శిథిలమైన డ్రైనేజీలు పునర్నిర్మాణానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే పురపాలక వర్గంపై తగిన రీతిలో తగిన రీతిలో వ్యవహరించాలని కోరుతున్నారు. అసలే సీజనల్ వ్యాదులు ప్రస్తుత కాలంలో దోమలు నివారణ కోసం పురపాలకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల జనం నిరసనాగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సంబురాలు

**- వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ సంబురాలను ఈ నెల 26న ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలని అన్నారు. హనుమకొండలోని వెయ్యి స్థంబాల దేవాలయం నుండి పబ్లిక్ గార్డెన్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రదర్శనకు పార్టీ కార్యకర్తలు పెద్దు ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండల సదాలక్ష్మి, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, నకీర్త ఓదెలు, మునిగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎంప్లాయిస్ యూనియన్

ప్రభాతవార్త- బాలసముద్రం:



రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బాబు, ఈదురు వెంకన్న ఆధ్వర్యంలో మర్యాదపర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, డిమాండ్లను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య భూమిక పోషించిందని తెలియజేశారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ నర్సంపేట రోడ్డులో గల పిడిఆర్ గార్డెన్‌లో పరకాల నియోజకవర్గం, సంగెం మండల జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి కూతురి వివాహ వేడుకలకు రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యమ లక్ష్యాలను సాదించుకుందాం

**-జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కొదండరాం**

మహబూబాబాద్‌నెట్‌వర్క్ సెంటర్,డిసెంబర్16,ప్రభాతవార్త



గతంలో 2014లో ఏర్పాటు చేసుకున్న ఉద్యమ లక్ష్యాలను ఈ ప్రజాప్రభుత్వం లో అందరి సమన్వయంతో సాదించుకుందామని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కొదండరాం అన్నారు. శనివారం మహబూబాబాద్‌లోని నలంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన హజరయ్యారు. ఈ సందర్భంగా తెజాసా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ, పిల్లి సుధాకర్‌ల ఆధ్వర్యంలో కోదండరాంను ఘనంగా సన్మానించారు. ఆర్టీసి జెఎసి పి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. విద్యారంగం, ఉపాద్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం కోరారు. ప్రభుత్వ భూమిలో వికలాంగులు వేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి పట్టాలు అందజేయాలని ఎం.ఆర్‌పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య వికలాంగుల తరుపున పాషా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెజాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, నాయకులు ఆరుద్ర పరమాత్మచారి, ఖాజాపాషా, మల్లయ్య, విష్ణువర్ధన్, పొక్కుల సదానందం, శ్రీనివాస్, బిక్షపతి, సాత్విక్, పిల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లలిత్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లా అదనపు కలెక్టర్(స్థానికసంస్థల)గా శనివారం పర్మర్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్ ఐఏఎస్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను మర్యాద పూర్వ కంగా కలిసి పూలబోకే అందచేశారు. బాధ్యతలు స్వీకరించిన నూతన అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్ ఐఏఎస్ ను ప్రత్యేక కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీవో పీడీ మొగులప్ప, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఈవో కె.రాము, సీపీఓ ఇస్మాయిల్, డీఏఓ వినోద్, డీపీఆర్‌ఓ రాజేంద్రప్రసాద్, ఏపీడీ నూరుద్దీన్ తదితరులు కలిసి అభినందనలు తెలియచేశారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండలం లోని మహ్మా దాపురం గ్రామానికి చెందిన తొట్ల మల్లయ్య అదే గ్రామానికి చెందిన కొండ్లె సాంబలక్ష్మి, మారెల్లి రాదమ్మ ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుం బాలను నర్స ంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించి ఓదా ర్చారు. ఎలా మృతి చెందారని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ పరా మర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీని వాస్‌రెడ్డి, మల్లంపల్లి సర్పంచ్ చుక్క రమేష్, నాయకులు కామ శోభన్‌బాబు, తొట్ల కుమార స్వామి, సొడారపు సారంగపాణి, డ్యాగం రాజేందర్, ప్రకాష్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్లపై సిపి ప్రత్యేక నజర్

### అర్ధరాత్రి వేళ పోలీసు స్టేషన్ల ఆకస్మిక తనిఖీ
### పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరుపై ఆరా

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్లపై వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ప్రత్యేక నజర్ సారించారు. అర్ధరాత్రి సమయాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు గాను అర్ధరాత్రి సమయంలో గీసుకొండ, సంగెం పోలీసు



స్టేషన్లను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. పోలీసు స్టేషన్ భవనాన్ని కూడా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు రాత్రి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను కమిషనర్ ఆరా తీశారు. అలాగే పెట్రోలింగ్ వాహనం పనితీరును కమిషనర్ పరిశీలించడంతో



పాటు రాత్రి సమయాల్లో సిబ్బంది నిర్వహించాల్సిన విధులు పెట్రోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఇకపై రోజు వారి పోలీసింగ్ అధికారులు దృష్టి పెట్టాలని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో అధికారులు, సిబ్బంది పోలీసు స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, రాత్రి సమయాల్లో పెట్రో వాహనాలు విని యోగిస్తూ ముమ్మరంగా పెట్రోలిలంగ్ నిర్వ హించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే స్థానికంగా ముందస్తుఉ సమాచారాన్ని సేక రించాల్సిన బాద్యత సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బందిపై ఉందని, విధుల్లో అలసత్వంతో వ్యవహరించ వద్దని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పోలీసు స్టేషన్ పరిసరాలను ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

#### డిస్ట్రిక్ గార్డ్స్ సిబ్బందితో కమిషనర్ సమావేశం

డిస్ట్రిక్ గార్డ్స్ సిబ్బందితో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ సమావే శమయ్యారు. పోలీసు కమిషనరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా డిస్ట్రిక్ గార్డ్స్ సంబంధించిన వ్యక్తిగత, శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ స ందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో డిస్ట్రిక్ గార్డ్స్ పనితీరు బాగుందని, ఇదే రీతిలో రాబోయే రోజుల్లో కొనసాగించాలన్నారు. ఈ విభాగంలో పని చేసే సిబ్బంది ప్రతిరోజు వ్యాయామాన్ని చేస్తూ దేహదారుఢ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా సిబ్బందికి ఏదైనా వ్యక్తిగత సమస్యలు ఉంటే తమ తోటి సిబ్బంది లేదా అధికారుల దృష్టికి



తీసుకుపోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ లక్ష్యం వైపు సాగిపోవాలని కమిషనర్ సూచించారు. రాబోయే రోజుల్లో కీలక మైన సమయాల్లో డిస్ట్రిక్ గార్డ్స్ సిబ్బంది సహ కారాన్ని వినియో గించు కోవడం జరుగు తుంద న్నారు. సిబ్బంది సంక్షేమం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం జరుగు తుందని పోలీసు కమిషనర్ తెలిపారు. ఈ సమా వేశంలో క్రైమ్స్ డిసిపి ముర ళీధర్, అదనపు డిసిపి సంజీవ్, ఏసిపిలు రమేష్, నాగయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, స్పర్జన్‌రాజు, శ్రీధం తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

ప్రభాతవార్త- బాలసముద్రం:

రాత్రి సమయాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు పరిశీ లించేందుకు గాను అర్ధరాత్రి సమయంలో గీసుగొండ, సంగెం పోలీసు స్టేషన్లో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో పరిసరాలను పరిశీ లించడంతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను పోలీస్ కమీషనర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు రాత్రి విదులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమీషనర్ ఆరాతీశారు. అలాగే పెట్రోలింగ్ వాహనం పనితీరును పోలీస్ కమీషనర్ పరిశీలించడంతో పాటు రాత్రి సమయాల్లో సిబ్బంది నిర్వహించాల్సిన విధులు పెట్రోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ఎన్నికల ప్రశాంతంగా ముగిసాయి. ఇకపై రోజువారి కార్యకలాపాలపై పోలీస్ అధికారులు దృష్టిపెట్టాలని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో అధికారులు, సిబ్బంది పోలీస్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, రాత్రి సమయాల్లో పెట్రో వాహనాలను వినియోగిస్తూ ముమ్మరంగా



పెట్రోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని, అలాగే స్థానికంగా ముందస్తు సమచారాన్ని సేకరించాల్సిన బాధ్యత సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బందిపై ఉందని విధుల్లో అలసత్వంతో వ్యవహరించవద్దని, నిరంతరం అప్రమత్తంగానే ఉండాలని, పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిసరాలను ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని పోలీస్ కమీషనర్ సిబంధిత అధికారులను ఆదేశించారు.

# ఓటరు జాబితా సమగ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలి

**మొదటి పేజి తరువాయి :**

సంఘము ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితా పకడ్బంధీగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేయడంతో పాటు పద్దెనిమిది సంవత్సరాలు పూర్తయిన వారికి ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బీఎల్వోలు అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటరు ఫోటో గుర్తింపు తదితర వివరాలు సమంగ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన పలు విషయాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ రాధికగుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, హనుమకొండ ఆర్డీవో రమేష్, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సెలక్షన్స్

ప్రభాతవార్త- సుబేదారి:

ఆదివారం హనుమకొండ జేఎస్ఎస్ గ్రౌండ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని కావున ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారులు సమయాపాలన పాటించి క్రీడా ప్రాంగణంలోకి చేరుకోవాలని మంచి ప్రతిభ కనబరిచి క్రీడాకారులు ఈ నెల 24, 25వ తేదిల్లో హైదరాబాద్‌లోని హెచ్ఐఎల్ గ్రౌండ్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపిక ప్రక్రియను ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ బీ.వీరన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

# వరంగల్ వార్త

## వరంగల్ తూర్పు బిఆర్ఎస్‌లో ముసలం

### బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ గూటికి

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైంది. బిఆర్ఎస్ పార్టీకి, అలాగే తూర్పు మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు అంత్యంత విధేయులుగా ఉన్న 24వ డివిజన్ బిఆర్ఎస్ అద్యక్షుడు పందికొండ శివరాజ్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి.సద్దాం, రాష్ట్ర వికలాంగుల ఫోరం అధ్యక్షుడు ఎండి. అజీమ్, డివిజన్ రజక ప్రెసిడెంట్ చాగంటి ఓంప్రకాశ్‌తో పాటు వీరి అనుచర వర్గంతో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధరావు దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. వారికి కొండా దంపతులు పార్టీ కండువాలు



కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతో తామంతా భంగ పడ్డామన్నారు. గత కొన్ని ఏండ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్న తమకు ఎటువంటి న్యాయం జరగలేదని, కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా తమను పట్టించుకునే పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డివిజన్‌లో తమను నమ్ముకున్న వాళ్లకు కూడా డివిజన్ నాయుకులైన తాము ముఖం చాటేసే పరిస్థితి నెలకొందని వారు వాపోయారు. వారి ఆవేదన విన్న కొండా దంపతులు తాము ఎల్లపుడు మీకు అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారని అధ్యక్షులు శివరాజ్, ఆజీమ్ తెలిపారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అడీషనల్ కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ జిల్లా అడీషనల్ కలెక్టర్ రాధిక గుప్తా శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అడీషనల్ కలెక్టర్ రాధికగుప్తా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలెక్టర్ చాంబర్‌తో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సీక్తాపట్నాయక్‌తో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సమావేశమయ్యారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తాను అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జి, డిఈఆర్డావో శ్రీనివాస్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచాచలను అందించారు. బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తాను పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.






# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను క్రమపద్ధతిలో అమలుచేయాలి

## -కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాబ్ బాబ్

*జనగామ టౌన్, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*

రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను క్రమపద్ధతిలో చిత్తశుద్ధితో అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాబ్ బాబ్ తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో కేవీపీఎస్ జనగామ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాబ్ బాబ్ హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసిందని, మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితబంధు వంటి




ముఖ్యమైన పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దళితబంధు పదిలక్షల నుంచి పన్నెండు లక్షలకు పెంచి ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. పదేండ్ల కాలంలో కొత్తగా ఎవరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని, రేషన్‌కార్డుకు నిజమైన లబ్ధిదారులైన దళితులకు కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని, అదేవిధంగా దళితులకు ఇచ్చిన వాగ్దానాలను క్రమపద్ధతిలో చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలను అమలు చేస్తే హర్షం వ్యక్తం చేస్తామని, ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే ప్రతిఘటిస్తామన్నారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లేరుల లలిత, జిల్లాప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, గద్దం యాదగిరి, మంద మహేందర్, బాణాల వెంకన్న, కల్లెపు శైలజ, జిల్లా కమిటీ సభ్యులు శాగ సాంబరాజు, అరూరి కృష్ణ, మచ్చ సంధ్య, అతియ, మారపాక రమేష్, కె.మధు తదితరులు 15మంది పాల్గొన్నారు.

## యశస్విని గెలుపుపట్ల తిరుపతిలో మొక్కులు చెల్లించిన కాంగ్రెస్‌నాయకులు

*పాలకుర్తి, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి గెలుపొందితే తిరుపతిలోని వేంకటేశ్వరస్వామి కొండకు కాలినడకన వచ్చి దర్శించుకుంటామని మొక్కిన మొక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు చెల్లించుకున్నారు. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికిచెందిన గ్రామపార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్, పార్టీ నాయకులు గోనె అశోక్‌రెడ్డి, అనుముల రమేష్, అనుముల కుమార్, గాదరి కుమార్, పొన్నాల దామోదర్‌రెడ్డి లు తిరుమల కొండకు కాలినడకన వెళ్లి వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తిలో కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీచేసిన యశస్వినిరెడ్డి మంత్రి దయాకర్‌రావుపై భారీ మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎంగా రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా యశస్వినిరెడ్డి గెలువడంతోపాటు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందని, అందుకుగాను తిరుపతికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.

## షుగర్‌వ్యాధి నిర్ధారణ - రక్తదాన శిబిరం

*జనగామ టౌన్, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



జనగామ పట్టణంలోని స్థానిక వీవర్స్ కాలనీలోని గుడివద్ద శనివారం ఉదయం అయ్యప్పస్వాములు, లయన్స్‌క్లబ్ ఆఫ్‌జనగామ మిలీనియం అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, కోడం శ్రీనివాస్ ఆధ్వర్యంలో షుగర్‌వ్యాధి నిర్ధారణ- రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ రీజియన్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ రక్తదానం వల్ల మీకు ఏమీ ఖర్చు ఉండదని, ఒకజీవితాన్ని కాపాడుతుందన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 20యూనిట్ల రక్తాన్ని సేకరించగా 55మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరాం శ్రీనివాస్, రక్తదాతలు కామిని సమ్మయ్య, రచ్చ సత్యనారాయణ, వంగ యుగేందర్, బొంతపల్లి వెంకటేశ్, రచ్చ శ్రీనివాస్, మచ్చకుమార్, ఉమేష్, గాదె నర్సింహులు, బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు రత్నం పాల్గొన్నారు.

## రన్నింగ్‌లో మొదటి బహుమతి సాధించిన సోమేశ్వర్

*పాలకుర్తి, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడా పోటీలలో భాగంగా రన్నింగ్‌లో పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన వనం సోమేశ్వర్ మొదటి బహుమతి సాధించాడు. దివ్యాంగుల సభలో జిల్లా అధికారులచే బహుమతిని అందుకున్నాడు. సోమేశ్వర్‌కు ఈ ప్రాంత క్రీడాభిమానులు, సహచర దివ్యాంగులు అభినందనలు తెలియచేశారు.

## ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

*కొడకండ్ల, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



మండలంలోని రామవరం గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బొమ్మగాని విక్రమ్‌గౌడ్ శనివారం వేర్వేరుగా హైదరాబాద్‌లో పొన్నం ప్రభాకర్‌గౌడ్, కొండా సురేఖలను కలిసి పూలబోకేలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం విక్రమ్‌గౌడ్ మాట్లాడుతూ బీసీ కులగణన కొరకు అసెంబ్లీలో తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని వారిని కోరినట్లు తెలిపారు. జనగామ జిల్లాకు సర్దార్‌సర్వాయి పాపన్న పేరును ప్రకటించడమే కాకుండా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతున్న ఎంపిటీసీని పరామర్శించిన ముత్తిరెడ్డి

*బచ్చన్నపేట, డిసెంబరు 16 (ప్రభాతవార్త) :*



మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన ఎంపిటీసీ చల్లా సక్కుబాయి గత వారం రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆస్పత్రికి చేరుకుని సక్కుబాయిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంతో ఉండాలని సూచించారు.

## చిరాగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ అందజేత

*జూలూరుపాడు, డిసెంబర్ 16 - (ప్రభాతవార్త):*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడులో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చిరాగ్ ఫౌండేషన్ యూఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, హెచ్.ఎం. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి

*భూపాలపల్లి, డిసెంబర్16, (ప్రభాతవార్త)*




భూపాలపల్లి ఏరియాలో డిస్మిస్ అయిన 47 మంది డిస్మిస్ కార్మికులకు తక్షణమే ఉద్యోగ అవకాశం కల్పించాలని ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో ఐఎఫ్‌టియు, జీఎల్‌బికేఎస్, ఏఐఎఫ్‌టియు కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సాధినేని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కార్మికుల సొమ్ముతో జల్సాలు చేస్తుందని, బిఐఎఫ్ఆర్ నుండి సంస్థను బయటకు తీసుకువచ్చి గత 25 ఏళ్లుగా లాభాల బాటలో తీసుకురావటం జరిగిందని అన్నారు. సింగరేణి ఆర్జించిన లాభాల్లో 49666 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించారని, కార్పోరేట్, ఆసుపత్రులు, బడా కాంట్రాక్టర్‌లకు సింగరేణి సొమ్మును దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. పాలక ప్రభుత్వాలు బొగ్గు పరిశ్రమను సజీవ సమాధి చేసి ఆస్ట్రేలియా నుండి మోడి బినామి సంస్థలైన అదాని బొగ్గును 30 వేల చొప్పున దిగుమతి చేసుకోవటం అత్యంత దుర్మార్గమని అన్నారు. కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా యాజమాన్యంకు కొమ్ముకాస్తున్న సంఘాలను ఈ ఎన్నికల్లో ఓడించాలని, విప్లవ కార్మిక సంఘాలు బలపరుస్తున్న చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంకు చంద్రగిరి శంకర్ అధ్యక్షత వహించగా నాయకులు ఆరెల్లి కృష్ణ, సిహెచ్ నర్సింగం, రామిశెట్టి సమ్మయ్య, బుర్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, డిసెంబర్16, (ప్రభాతవార్త)*

ఈనెల 23న జరిగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీఎన్‌జీవో కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బూరుగు రవికుమార్ అన్నారు. శనివారం టిఎన్‌జీవో భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరింపటం జరుగుతుందని వెల్లడించారు. ఈనెల 23న జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంకు జిల్లా కలెక్టర్, ఎంఎల్ఎ, ఎంఎల్‌సి తదితరులు హాజరు అవుతున్నందున విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు సామ్యెల్, ములుగు జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌సింగ్, కార్యదర్శి హరిక్రిష్ణ, కోశాధికారి దశరథరామారావు, ఉపాధ్యక్షులు శ్రీనాద్, సత్యనారాయణ, వైస్ ప్రసిడెంట్ అలివేలు, జాయింట్ సెక్రటరీ మనీషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ జమల్, అన్వర్‌బేగ్, సీటీ యూనిట్ అధ్యక్షులు పోలు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న కల్వార్టుతో పొంచి ఉన్న ప్రమాదం

**చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

కల్వార్టు పైపులు దెబ్బతినగా ప్రమాదం పొంచిఉన్న సంఘటన మండలంలోని జల్లి గ్రామ సమీపంలో నెలకొంది. జల్లి లింగగిరి, ప్రధాన రహదారి గ్రామ సమీపంలోని మూల మలుపు వద్ద వరద నీరు పోయేందుకు గతంలో పైపులు వేసి కల్వార్టును నిర్మించారు. మూలమలుపు వద్ద ప్రధాన రహదారిపై ఉన్న కల్వార్టు పైప్‌లైన్ కొద్ది రోజుల క్రితం ద్వంసమైందని స్థానికులు పేర్కొన్నారు. రోజులు గడుస్తున్నా కల్వార్టు పైపు దెబ్బతిందన్నారు.



**ప్రయాణికుల ఆందోళన..**

జల్లి నుండి శంకరంతండా లింగగిరి, సూరిపల్లి మార్గంలో నిత్యం వాహనాల రద్దీ ఉంటుందన్నారు. మూల మలుపు వద్ద కల్వార్టు పాడైపోవడంతో ప్రమాదం పొంచి ఉందంటున్నారు. రాత్రిపూట వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. కల్వార్టు పైపులు పాడైపోయిన సంబంధిత అధి, కారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదంటున్నారు. అసలే మూలమలుపు ఆపై దెబ్బతిన్న పైపులతో ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ



**నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ఇటీవల నర్సంపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదలోని నీమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందిన వద్నాల వంశీకృష్ణయాదవ్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేసి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, జడ్పిఫ్లోర్లఈడర్ పెద్ది స్వప్న, స్థానిక కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే దొంతి పరామర్శ..**

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వద్నాల వంశీకృష్ణ రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కోకో పోటీలకు సూరిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని

**నెక్కొండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



కర్ణాటక రాష్ట్రంలోని టిన్సూర్ జిల్లాలో డిసెంబర్ 17వ తేది నుండి డిసెంబర్ 19 వరకు జరుగు 33వ సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో జడ్పీహెచ్ఎస్ సూరిపల్లి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మూడు జానకి జాతీయ స్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు సూరిపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ తెలిపారు. నవంబర్ 15వ తేది నుండి నంబర్ 17వ తేది వరకు మెదక్ జిల్లాలోని తుఫ్రాన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో జానకి తన ప్రతిభతో వరంగల్ జిల్లాకు ద్వితీయ స్థానం సాధించి జాతీయ ఖోఖో పోటీలకు ఎంపికైనదని కోచ్ కోట రాంబాబు తెలిపారు. జాతీయ స్థాయి కోకో పోటీలకు ఎంపికైన జానకీ కోచ్ రాంబాబుని నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి వనమల్ల రత్నమాలు సూరిపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ బత్తుల పరమేశ్వర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగారపు గీతభాస్కర్, సూరిపల్లి గ్రామ ఎంపిటిసి మాదాటి శారధ, శ్రీనివాస్, శాఖల ఏఎంసి చైర్మన్ పరకాల వెంకటమల్లు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్, జోగయ్య, రమేష్, శాంతివతి, నర్సింగరావు, అన్నపూర్ణ బాబు, వెంకటలక్ష్మి, మహేశ్వర్, వీరలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దుగ్గొండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఈవో సాంబయ్య అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవా లన్నారు. దావఖాన ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం



రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న పగిలిన పెంకులు కొబ్బరి చిప్పలు, టైరు ముక్కలను ఉంచుకోవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ కక్కెర్ల అరుణ, వెంకటనర్సమ్మ, ఏఎన్ఎం రజిత, సరిత, సీఏలు సంధ్యారాణి, మాధవి, ఆశా కార్యకర్త, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## క్యాంపస్ ప్లేస్మెంట్‌లో 15మంది విద్యార్థుల ఎంపిక



**చెన్నారావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

క్యాంపస్ ప్లేస్మెంట్‌లో 15మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఎంపికైనట్లు జయముఖి కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన డ్రాఫ్ట్ సోర్సింగ్ వారిచే క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహించారు. బీటెక్‌లోని మెకానికల్, సివిల్, బ్రాంచిల ఫైనలియర్ విద్యార్థులు మొత్తం వంద మంది పోటీలో పాల్గొనడం జరిగిందని శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో రాత పరీక్ష టెక్నికల్‌రౌండ్, హెచ్ఆర్ రౌండ్ విభాగాల్లో పోటీలు చేపట్టగా 15మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. వారంతా ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు సంపాదించడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించి వారికి నియామకపు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి యేటా క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ఎంతో స్పందన లభిస్తుందని తద్వారా ప్రతిభ ఉన్న విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకుంటున్నారన్నారు. ఇదే స్పూర్తిగా విద్యార్థులు మరిన్ని లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ బాధ్యులు జావిద్ మహ్మద్, హెడ్ ఇంజనీర్ ఆరో జలస్వాల్, కళాశాల డైరెక్టర్ వాహిణి దేవి, ప్రిన్సిపాల్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్లేస్మెంట్ ఇంచార్జి శ్రీరాం తదితరులు ఉన్నారు.

## ప్రొఫేసర్ కోదండరామ్‌ను సన్మానించిన ముస్లిం నాయకులు



**నర్సంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త**

ప్రొఫేసర్ కోదండరామ్‌సార్‌ను నర్సంపేటకు వచ్చిన సందర్భంగా ప్రముఖ ముస్లిం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ నివాసంలో మహమ్మద్ ఖలీద్ సయ్యద్‌షేక్ జావిద్ మిత్రబృందం సారును ఘనంగా సన్మానించారు. అనంతరం సార్ యొక్క సేవలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరమన్నారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని పార్టీలను అన్ని వర్గాల ప్రజలకు నాయకత్వం వహించి తెలంగాణ సాధించుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం సారును గుర్తించకపోవడం అహంకారమని అందువల్లే ఈ రోజు ఓడిపోవడం జరిగిందన్నారు. రాభోయే స్థానిక సంస్థలు పార్లమెంట్ ఎన్నికల్లో కోదండరామ్‌సార్‌కి కీలక బాధ్యతలు అప్పగించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సందాని, హాఫీజ్ నోమాన్, సత్తార్, సాబ్, మునీర్‌సాబ్, హర్షత్ ఇర్ఫాన్, మౌలిసా తదితర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# కార్మికుల హక్కుల పరిరక్షణ బిఎంఎస్ లక్ష్యం

## బిఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్

*భూపాలపల్లి, డిసెంబర్16, (ప్రభాతవార్త)*

కార్మికుల హక్కుల పరిరక్షణ బిఎంఎస్ లక్ష్యమని, వారి హక్కుల సాధనలో ముందున్నామని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని ఏరియా వర్క్‌షాపులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్ర సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కో 26 వేల కోట్ల బకాయిలను వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు నూతన బొగ్గు బ్లాకులను వేలంలో పాల్గొనకుండా గనుల కేటాయింపు చేయకుండా చేతిలో ఉన్నటువంటి బొగ్గు బ్లాకులు కరిగిపోతున్నాయని అన్నారు. కొత్త గనులు రానందున సింగరేణి కార్మికులకు ఉద్యోగ భద్రత కరువయిందని, దేశ వ్యాప్తంగా చట్టబద్ధమైనటువంటి బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మూలంగా సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, సింగరేణికి సంబందించిన నిధుల కేటాయింపు, నిధుల దారిమల్లింపు విషయంలో విచారణ చేపట్టి ఇందుకు బాద్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు ఏటా తెలంగాణ ప్రభుత్వంకు ఐదు వేల కోట్లు చెల్లించటం జరుగుతుందని, సింగరేణి కార్మికులు చెల్లిస్తున్న అదాయపు పన్నును రాష్ట్ర ప్రభుత్వం రియంబర్స్ మెంట్స్ చెల్లించాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను నుండి మినహాయించటంతో పాటు సొంతింటి పథకంను అమలు చేయాలని గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల కోసం 11వ వేతన ఒప్పందంను మెరుగుగా సాధించటం జరిగిందని, కనీస వేతనం పెంపుతో పాటు అలవెన్స్‌లను కార్మికుల కోసం సాధించామన్నారు. వేతనాల పెంపు కోసం పోరాటం చేసిన బిఎంఎస్‌ను వచ్చే సింగరేణి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. సింగరేణిలోని టిబిజికెఎస్, ఐఎన్‌టియుసిలకు దేశ వ్యాప్తంగా ఎటువంటి గుర్తింపు లేదని కోలిండియా పరిధిలో జరిగే ఎటువంటి సమావేశాలకు అర్హత లేదని స్పష్టం చేశారు. ఆ రెండు సంఘాలు కార్మికులను ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. రానున్న 12 వేతన ఒప్పందం విషయంలో కార్మికులకు మంచి వేతనాలను సాధించటం కోసం బిఎంఎస్ పోరాటం సాగిస్తుందని వెల్లడించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పోవాలంటే బిఎంఎస్‌ను కార్మికులకు ఆదరించాలని కోరారు. ఇప్పటికే సింగరేణి కార్మికులకు సంబందించిన ఆదాయపు పన్ను విషయంలో కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న మోడి ప్రభుత్వం ఆదాయపు పన్ను విషయంలో త్వరలో ప్రకటన చేస్తుందని అన్నారు. తెలంగాణలోని సింగరేణి కార్మికుల విషయంలో బిఎంఎస్ పోరాట కార్యక్రమాలను చేపట్టి లాభాల వాటా, పెన్షన్, తదితర విషయాలపై ఆందోళన కార్యక్రమాలను చేపట్టిందని వెల్లడించారు. సింగరేణిలో అప్పెల్‌ను తిరిగి కొనసాగించటం కోసం చర్యలు తీసుకుంటామని, సింగరేణిలో అవినీతి పాలనకు అంతం చేయాలంటే బిఎంఎస్‌కు గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాంచీ కమిటీ నాయకులు వి సుజేందర్, లక్ష్మణ్, ఈఘుల శ్రీనివాస్, పి మల్లేష్, రేణుకుంట్ల మల్లేష్, పాండ్రాల మల్లేష్, కదారి శంకర్, ఈర్ల సదానందం, రాసకట్ల నర్సింగరావు, కార్తీక్, ఎండి యూసుఫ్, రాజు, నారాయణ, అన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూంల కోసం మహిళల రాస్తారోకో

*భూపాలపల్లిరూరల్, డిసెంబర్16, (ప్రభాతవార్త)*



డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మహిళలు రాస్తారోకో చేపట్టారు. సుమారు 100 మంది మహిళలు ఈ రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భాస్కర్‌గడ్డ సమీపంలోని 416 డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ విషయంలో అర్హులకు అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం, మున్సిపల్ కౌన్సిలర్‌లు పారదర్శకంగా డబుల్ బెడ్ రూంలను పంపిణీ చేయలేదని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ మరోసారి సర్వే చేసి పంపిణీ చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని, మాకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని మున్సిపల్ కమీషనర్‌ను పిలిపించి మహిళలతో మాట్లాడించి స్పష్టమైన హామీ ఇవ్వటంతో రాస్తారోకో విరమించారు.

## నేతకాని కులస్తులకు నామినేటేడ్ పదవులు ఇవ్వాలి

*భూపాలపల్లిరూరల్, డిసెంబర్16, (ప్రభాతవార్త)*



నేతకాని కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నామినేటేడ్ పోస్టులు కల్పించాలని జిల్లా నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బౌతు రాజేష్, యూత్ అధ్యక్షుడు బౌతు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో, కోల్‌బెల్ట్ ప్రాంతంలో అత్యధికంగా నేతకాని కులస్తులు ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాటం సాగించారని అన్నారు. గత ప్రభుత్వాలు తమ కులానికి చెందిన వారికి ఎటువంటి ప్రాధాన్యత కల్పించలేదని, కాంగ్రేస్ ప్రభుత్వం గుర్తించి నామినేటేడ్ పదవులలో అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గుమాస భూమయ్య, గోగుల మదన్మోహన్, చల్లూరి సారయ్య, జాడీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆద్వర్యంలో ఆటలపోటీలు

*భూపాలపల్లి, డిసెంబర్16, (ప్రభాతవార్త)*



సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో భూపాలపల్లి ఏరియాలో శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల 23న జరిగే ఆవిర్భావ వేడుకల సందర్భంగా బహుమతులను అందజేస్తామని డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం తెలిపారు. డివైపిఎం బి శ్యాంప్రసాద్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, సేవా కో ఆర్డినేటర్ ప్రవీణ్, సేవా కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపిస్తే హక్కులను సాధిస్తాం

*భూపాలపల్లి, డిసెంబర్16, (ప్రభాతవార్త)*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే గని కార్మికుల హక్కులను సాధిస్తామని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని ఏరియా వర్క్‌షాపు, స్టోర్‌లో శనివారం పిట్ సెక్రటరీ కూతురు కుమార్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో జోగ బుచ్చయ్య మాట్లాడారు. ఐఎన్‌టియుసి హయాంలో భూపాలపల్లి ఏరియాలో టిటు క్వార్టర్స్ అలాట్‌మెంట్‌ను బేస్‌మెంట్ లేవల్‌లో ఇప్పించటం జరిగిందని గుర్తు చేశారు. గతంలో గెలిచిన టిబిజికెఎస్, ఏఐటియుసి సంఘాలు యాజమాన్యంకు తొత్తు సంఘాలుగా మారి కార్మికుల హక్కులను తాకట్టుపెట్టారని ఆరోపించారు. కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కార్మికుల హక్కులను పరిరక్షించటంతో పాటు అనేక డిమాండ్లను అమలు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. నాయకులు రఘుపతిరెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, మధుకర్‌రెడ్డి, హుస్సేన్, రాములు, పొనగంటి క్రిష్ణ, బండారి మల్లేష్, భరత్, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితి కలిగిన సీఐటియును గెలిపించాలి

*భూపాలపల్లి, డిసెంబర్16, (ప్రభాతవార్త)*

సింగరేణిలో ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నిజాయితి కలిగిన సీఐటియును గెలిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య కార్మికులను కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటికే 1వ గనిలో గేట్ మీటింగ్ బ్రాంచీ అధ్యక్షులు తోగరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా కంపేటి రాజయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పోరాటం చేస్తున్న సీఐటియు ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన 29 వేల కోట్లను పోరాడి సాధిస్తామని, సింగరేణి కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్లను అందించటం కోసం కృషి చేస్తామన్నారు. కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. కోలిండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు వేతనాలు, అలవెన్స్‌లు అందేలా కృషి జరుగుతుందని వెల్లడించారు. సింగరేణిలో సీఐటియును గెలిపిస్తే 12 డిమాండ్లను సాధించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు ఆసంగి సురేష్, రమేష్, శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువ కార్మికుల సమస్యల పరిష్కారం ఏఐటియుసితో సాధ్యం

*భూపాలపల్లి, డిసెంబర్16, (ప్రభాతవార్త)*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిస్తే యువకార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8 ఇంక్లయిన్ వద్ద శనివారం పిట్ సెక్రటరీ ఎల్ శంకర్ అధ్యక్షతన గేట్‌మీటింగ్ నిర్వహించగా మోటపలుకుల రమేష్ మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘంగా కొనసాగిన టిబిజికెఎస్ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, సింగరేణిలో యువ కార్మికుల మనుగడ ఉండాలంటే ఏఐటియుసిని గెలిపించాలని కోరారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, సింగరేణిలో అనుభవిస్తున్న హక్కులను ఏఐటియుసి సాధించినవే అని అన్నారు. సింగరేణి కార్మిక శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన ఘనత ఏఐటియుసికి దక్కుతుందని అన్నారు. సింగరేణిలో లాభాల వాటా, దీపావళి బోనస్, రఘునాథ్‌రెడ్డి అవార్డు కింద ఇంక్రిమెంట్, ప్రమోషన్‌లు ఇలా అనేక హక్కులను సాధించామన్నారు. ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత 10 ఏళ్ల పాటు కార్మికుల తరపున ఎటువంటి పోరాటాలు చేయని ఐఎన్‌టియుసి, కాంగ్రేస్ ప్రభుత్వం రాగానే ఎనలేని ప్రేమ చూపుతుందని విమర్శించారు. ఈ గేట్ మీటింగ్‌లో యువ కార్మికులు 100 మంది యూనియన్‌లో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో నాయకులు ఎం విజేందర్, మాతంగి రాంచందర్, చంద్రమౌళి, రవికుమార్, కృష్ణారెడ్డి, బి శ్రీనివాస్, డి శ్రీకాంత్, పి కృష్ణ, ఎండి రఫీ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా జీవించాలంటే రాజీ మార్గమే సరైంది

### -లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి


### -జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్‌ప్రసాద్



మహబూబాబాద్, డిసెంబర్16,(ప్రభాతవార్త) కేసుల పరిష్కారంలో రాజీ మార్గమే సరైందని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రశాంత జీవనం కోసం ఈ నెల 30న జిల్లా న్యాయస్థానం ఆవరణలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపడుతున్నందున వివిధ కేసుల్లో ఉన్న కక్షిదారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఈ లోక్‌అదాలత్‌లో కేసులకు సంబందించి ఇరు వర్గాల వారు పాల్గొని తమ కేసులను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేసుల పరిష్కారంతో ప్రశాంత జీవనం గడిపేందుకు వీలుందని జీవన మార్గం సుగమం అవుతుందని అన్నారు.

## మనస్థాపంతో గిరిజన నిరుద్యోగి ఆత్మహత్య





గార్ల, డిసెంబర్16 (ప్రభాతవార్త) ఉన్నత చదువుపూర్తి చేసుకొని యేండ్లు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న విషాదసంఘటన మండలంలో శనివారం జరిగింది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి రాజుతండా పంచాయితీ ఎర్రమట్టి తండా గ్రామానికి చెందిన భూక్య వినయ్‌కుమార్(23) యువకుడు డిగ్రీపూర్తి చేసుకొని పలు ఉద్యోగాలకు ధరఖాస్తులు చేసుకొని కోచింగ్ తీసుకోవడం జరుగుతుంది. పరీక్షలు వాయిదా పడుతుండటంతో కోచింగ్ సెంటర్ నుండి సొంత గ్రామానికి గత కొంత కాలంగా ఇంటివద్దనే ఖాళీగా ఉంటు తల్లితో కలిసి కూలీపనులకు వెళ్ళ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో లేదో అని నిరాశపడుతు ఉండేవాడని తెలిపారు. ఈమధ్య కొన్ని రోజుల నుండి నాకు ఉద్యోగం రాదని మనస్థాపం పడుతు స్నేహితులతో అంటు ఉండేవాడని, ఉన్నత చదువు చదివి గ్రామంలో కూలీ పనులు చేసుకోవాలా అని మనస్థాపంతో సూసైడ్‌నోట్ రాసుకొని శుక్రవారం రాత్రి పురుగుల మందు సేవించి దోర్నకల్ సమీపంలోని వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. యువకుడు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. నిరుపేద కుటుంబమైనా కూలీనాలీ చేసుకొని డబ్బులు పెట్టి ఉన్నత చదువులు చదివించి చేతికందిన కొడుకు విగతజీవిగా పడిఉండటానికి చూసి మృతదేహంపై పడి తల్లి రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించాయి.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

బయ్యారం డిసెంబరు 16(ప్రభాతవార్త) పురుగుల మందు సేవించి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన ఇసుగుర్తి రోహిణి(26) 5సంవత్సరాల క్రితంఇదే గ్రామానికి చెందిన హరీష్‌ను ప్రేమించి పెండ్లి చేసుకుంది. గత కొద్దిరోజులుగా భర్త మద్యం తాగి రావడం ఇంటిని పట్టించుకోక పోవడం మద్యానికి బానిస కావడంతో భర్త ఇంటికి వచ్చి గొడవపడటంతో మనస్థాపంచెందిన రోహిణి పురుగుల మందు తాగింది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందింది.మృతురాలుకు భర్త ఒక కూతురు ఉంది.మృతురాలు తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు బయ్యారం ఎస్ఐ ఉపేందర్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు

### -రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### -మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్



మహబూబాబాద్,డిసెంబర్16,(ప్రభాతవార్త) బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని మీ వెంట నేనున్నానని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ భరోసా కల్పించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్నివిధాలు అభివృద్ధి చేసింది మేమేనని ధీమా వ్యక్తం చేశారు. పదవి ఉన్నా లేకపోయినా కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని నియోజకవర్గ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురవి ఆలయంలో హుండి లెక్కింపు



కురవి,డిసెంబర్16,(ప్రభాతవార్త) మండలకేంద్రంలోని భద్రకాళిసమేత వీరభద్రస్వామి ఆలయంలోని హుండిలను శనివారం లెక్కించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. సెప్టెంబర్ 27 నుండి ఈ నెల 14వరకు భక్తుల సమర్పించిన కానుకల ద్వారా రూ.26,19,249 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ నందనం కవిత పర్యవేక్షించారన్నారు.

## సైదులు మృతి బాధాకరం



కురవి,డిసెంబర్16,(ప్రభాతవార్త) మండలకేంద్రానికి చెందిన కుమ్మరికుంట్ల సైదులు కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందాడు. మండల కాంగ్రెస్ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతునికి నివాళులు అర్పించిన వారిలో ఎర్ర నాగేశ్వర్‌రావు, రాజేంద్ర నారాయణ, బాలగాని శ్రీనివాస్, వీరభద్రమ్, అనబత్తుల వీరభద్రమ్, లక్ష్మణ్, వినయ్‌లు ఉన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## హైస్కూల్ విద్యార్థులకు టై,బెల్టుల అందజేత



మరిపెడ,డిసెంబర్16,(ప్రభాతవార్త) మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన కొమ్ము చంద్రశేఖర్ కుమారుడు కొమ్ము లోకేష్‌కు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సందర్భంగా జెడ్పిహెచ్ పాఠశాలలోని 40మంది విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఎల్డి అశోక్, స్కూల్ హెడ్‌మాస్టర్ శశిధర్, ఉపాధ్యాయులు, యువత చిర మధుసూదన్, చరణ్, సతీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



మరిపెడ,డిసెంబర్16,(ప్రభాతవార్త) ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర విద్యాశాఖ డిప్యూటి డైరెక్టర్ ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుపట్టికను, ఉపాధ్యాయుల రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఉపాధ్యాయులు విద్యార్థుల, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విద్యార్థుల యొక్క నైపుణ్యాలను, చదువుపట్ల శ్రద్ధ తీసుకొని మంచి గ్రేడింగ్ సాధించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కన్నతల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. చెడు మార్గాలకు దూరంగా ఉండి తమ లక్ష్యసాధనకోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పూల్‌చంద్, హైస్కూల్ హెడ్మాస్టర్ బి.భాస్కర్‌రావు, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం నరహరి, ఎస్ఎంసి చైర్మన్ దేవేందర్, పాఠశాల సిఆర్‌పి సత్య శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌పిజి వినియోగదారులు ఈకెవైసి కోసం గ్యాస్ ఎజెన్సీకి రావొద్దు

మహబూబాబాద్,డిసెంబర్16,(ప్రభాతవార్త) జిల్లాలోని ఎల్‌పిజి వినియోగదారులు ఈకెవైసి కోసం ఎల్‌పిజి ఏజెన్సీల వద్దకు రావాల్సిన అవసరం లేదని ఎల్‌పిజి మహబూబాబాద్ ఏజెన్సి మేనేజర్ ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకం సిలిండర్‌కు రూ.500స్కీమ్‌ను పొందేందుకు డిసెంబర్ 31లోపు ఈకెవైసి చేయాలని వదంతులు రావడంతో ప్రజలు భారీ సంఖ్యలో ఏజెన్సీలకు వస్తున్నారని అవన్ని పుకార్లు అని ప్రజలు నమ్మి గ్యాస్ ఏజెన్సీల వద్దకు వచ్చి ఇబ్బందులు పడొద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సిలిండర్‌కు రూ.500 విధివిధానాలను ఇంకా అమలు చేయలేదని తెలిపారు. ఎల్‌పిజి డెలివరి బాయ్స్ సిలిండర్ డెలివరి కోసం వచ్చినప్పుడు మీ ఈకెవైసిని పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. ప్రజలందరు గమనించి తమ విలువైన సమయాన్ని వృధాచేసుకోవద్దని, ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్‌ల వద్దకు వచ్చి శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బోలోరో ట్రాలీ

### చర్లపల్లి వాసి మృతి

బయ్యారం డిసెంబరు 16 (ప్రభాతవార్త) మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన కుర్సం వెంకన్న (40) డ్రైవర్ గోగుల సాయిలు శనివారం వరంగల్ నుండి కామేపల్లి మండలంలోని ఏనుకూరుకు బాయిలర్ కోళ్ళతో బోలోరోట్రాలీతో పోతుండగా ఏన్కూర్ వద్ద రోడ్డు మూలమలుపు కాడ లారీ ఆగి ఉండ టంతో లారీని గమనించకపోవడంతో లారీని ట్రాలీ ఢీకొట్టడంతో ఇదే ట్రాలీలో ఉన్న కుర్సం వెంకన్న(40) అక్కడి అక్కడే మృతి చెందాడు.డ్రైవర్ గోగుల సాయిది కూడా బయ్యారం మండలంలోని వెంకట్రాంపురం ఇతనికి కూడా తీవ్రగాయాలు కావడం పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ప్రభుత్వఆస్పత్రికి తరలించగా చికిత్స కొనసాగుతున్నది.

# తగ్గని కోతుల బెడద .. భయంతో ప్రజలు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి :
ఎల్కతుర్తి మండలం కేంద్రంలోనే కాకుండా దామెరాచింతలపల్లి తదితర గ్రామాల్లో కోతుల బెడద ఉన్నందున ప్రజలు, విద్యార్థులను ఎక్కడ కరుస్తాయోనని అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని ఉంటున్నారు. ఉదయం, రాత్రి వేళలో ఇళ్ళల్లోకి చొరబడి ఇంట్లో ఉన్న సామాన్లను ఎత్తుకుపోతున్న సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. తలుపులు తెరిస్తే ఆఘమే అని ప్రజలు వాపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కోతుల సమస్యలను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. కోతుల బెడద ఉన్న కారణంగా కొన్ని గ్రామాల్లో స్వంత డబ్బులతో ఇంటికి రూ.500 జమ చేసుకుని పట్టించినప్పటికి కోతుల సమస్య తప్పడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.



## మద్యం షాపు తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

కన్నాయిగూడెం ప్రభాతవార్త:
శనివారం కన్నాయిగూడెం మద్యం షాపును ఎక్సైజ్ సీఐ పకీర తనిఖీ చేశారు. మద్యం షాపులో ఎన్ని రకాల బ్రాండ్, విస్కీ అమ్ముతున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మాలని సూచించారు. షాపులో కూలింగ్ కొరకు రిఫ్రిజిరేటర్ లేకపోవడంతో మండల ప్రజలకు బీర్లు ఎలా అమ్ముతున్నారని మద్యం నిర్వాహకుని ప్రశ్నించారు. మద్యం అమ్మకాల్లో సమయపాలన పాటించాలని అన్నారు.

**-తూతూ మంత్రపు తనిఖీలేనా?**

మండలంలో ఓ పక్క గుడుంబా జోరుగా అమ్ముతుంటే మరోపక్క బెల్టు షాపులు విచ్చలవిడిగా ఏర్పడి మండలంలో ప్రజలకు బెల్టు షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తుంటే ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో ఒక్క బెల్టు షాపులో ఒక సీసా కూడా పట్టుకోకపోవడంతో ఎక్సైజ్ అధికారులు తు తు మంత్రపు తనిఖీలు నిర్వహిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం బెల్టు షాపులను అరికట్టే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే సంబంధిత స్థానిక అబ్కారి అధికారులు మాత్రం బెల్టు షాపులను అరికట్టే ఆలోచనే చేయడం లేదని మండలంలో ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఏది ఏమైనా కన్నాయిగూడెం మండలంలో మద్యం దందాను అరికట్టడంలో అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఎలాంటి బాధ్యత తీసుకుంటారో వేచి చూడాలి.



## రోడ్ ప్రమాదంలో గాయపడిన బాధితుడికి మండల కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం రోహీర్ గ్రామానికి చెందిన సోదారి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడిని వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ.గౌస్ పాషా, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, జిమిడా రవి, సోదారి పోషయ్య, సోదారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీఓస్ ఏటూరునాగారం యూనిట్ ఎన్నిక

ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:
టీఎన్జీఓస్ ములుగు జిల్లా కార్యదర్శి పోలురాజు ఆధ్వర్యంలో ఏటూర్ నాగారం యూనిట్ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా ముసుకు అనిల్ కుమార్, బి.అశోక్ కార్యదర్శిగా వి.మువిన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీగా పి.రజిత, ఆర్గనైజింగ్ రేణుక, పబ్లిసిటీ సెక్రెటరీ కే.బిక్షపతి, ఈసీ మెంబర్ రియాజ్ ఖాన్, భాను ప్రకాష్ ఉద్యోగస్తులను యూనిట్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వరరావు, కోశాధికారి భూక్య లాలూ నాయక్, ములుగు యూనిట్ కార్యదర్శి ప్రదీప్, సురేష్, రమాదేవి, కార్యదర్శి, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్బిఐ లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి**

చిట్యాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ, బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బీఐ లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి అన్నారు. చిట్యాల మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు మేనేజర్ సురేష్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్బీఐ లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి హజరై మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసినటువంటి సంక్షేమ పథకాలను వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎక్కువగా బ్యాంకుతో ఋణపడి ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ..ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు దేశాభివృద్ధి కోసం తీసుకురావడం జరిగిందని, ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ లేని వారికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఎంతోమంది ప్రజలకు వైద్య ఖర్చులు లేకుండా వైద్యం అందజేస్తున్నాయని, సుకన్య యోజన కింత ఆడపిల్లలకు ఒక వరంలా మారిందని పేర్కొన్నారు. అలాగే కిసాన్ సంబంధించి రూ.6వేల చొప్పున రైతులకు మేలు జరుగుతున్నదని అదేవిధంగా విశ్వకర్మ యోజన కింత 18రకాల చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి కాళ్లతో నిలబడే విధంగా ప్రధాని మోడీ చేస్తున్నారని చెప్పారు.



అదేవిధంగా రైతులకు ఎంతో ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నారని కావున ప్రతి సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, గ్యాస్ ఏజెన్సీ రజిత, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, వైద్య బృందం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్ రావు, ఎంపిటీసీ కట్కూరి పద్మ-నరేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి ప్రసాద్ రావు, చిట్యాల బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రాజు, గజనాల రవీందర్, బిజెవైఎం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వల్లా ప్రవీణ్, నాయకులు తూముల జగదీషన, కిషోర్, గుండ మణికుమార్, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

తొర్రూరు,డిసెంబర్ 16,ప్రభాతవార్త



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక సమత డిగ్రీ కళాశాలలో శనివారం నాంచార్ మదూర్ శివారులో రెడ్డి గార్డెన్లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా స్థానిక డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో చదువాలని,మనం నిర్దేశించిన మార్గంలో పయనించాలని దీని వలన ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె,యాదగిరి రెడ్డి,కళాశాల డైరెక్టర్ కె.రాజేందర్ రెడ్డి, ఎ.రాంరెడ్డి, నర్సింహారెడ్డి, కెనర బ్యాంక్ మేనేజర్ సహదేవ్ అదేవిధంగా కళాశాల కరస్పాండెంట్ డైరెక్టర రఘునాథరెడ్డి,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన విజ్ఞాన్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు నోముల నాగేశ్వర్రావు ఇటీవల స్వర్గస్తుడు కావడంతో,1984..85 విద్యాసంవత్సరం 10వ తరగతి బ్యాచ్కు చెందిన చిన్న నాటి స్నేహితులు మృతుడైన స్నేహితుని కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్,గ్రామ సర్పంచ్ రాంమూర్తి,ఎంపిటీసీ తమ్మడపల్లి రజిని కుమార్,వార్డు సభ్యులు పరిపాటి రవీందర్ రెడ్డి,నోముల ప్రసాదు,నాల్లం ప్రకాష్తోపాటు బంధువులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో లంబాడ సామాజికవర్గానికి సముచితస్థానం కల్పించాలి

గార్ల, డిసెంబర్16 ప్రభాతవార్త:



రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన లంబాడాలకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించి సామాజిక న్యాయం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో నూతన ముఖ్యమంత్రిగా పదవీబాధ్యలు చేపట్టిన ఎనుముల రేవంత్రెడ్డికి, మంత్రి వర్గానికి పార్టీతరుపున శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో లంబాడాలు అత్యధిక శాతం ఉన్న 60నియోజకవర్గాలలోనే కాంగ్రెస్పార్టీ ఘనవిజయం సాధించిందని పెర్కొన్నారు. రాష్ట్రంలో బంజారాలు ఏకపక్షంగా కాంగ్రెస్పార్టీకి ఓటువేసి పార్టీకి అండగా నిలిచి విశ్వాసాన్ని చాటారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధంగా ఈప్రభుత్వ హయాంలో అన్యాయం జరగకుండా ఆదివాసీ గిరిజనుల బతుకుల్లో మార్పు దిశగా ప్రస్తుత ప్రభుత్వం పనిచేయాలని కోరారు. గెలిచిన గిరిజన ప్రతినిధులు ఐక్యంగా ఆదివాసీ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.

# పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన ఆర్డీఓ



**అదనంగా మరో మూడు పోలింగ్ కేంద్రాలు**

గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనల నేపథ్యంలో మానుకోట ఆర్డీఓ ఎల్ అలివేలు శనివారం ఆయా గ్రామాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం 51 పోలింగ్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అయితే గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో మండలంలోని గుండెంగ, పొనుగోడు, మట్టెవాడ, అయోధ్యాపురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రద్దీ ఎక్కువగా ఉండడంతో పోలింగ్ ప్రక్రియ రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. అయితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మండలంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చర్యలకు అధికారులు శ్రీకారం చుట్టారు. జిల్లా ఎన్నికల అధికారి (కలెక్టర్) ఆదేశాల మేరకు మండలంలోని గుండెంగ, పొనుగోడు, మట్టెవాడ గ్రామాల్లో అదనంగా ఒక్కో పోలింగ్ కేంద్రం ఏర్పాటు మంజూరు కొరకు తహసిల్దార్ ప్రతిపాదనలు అందజేసినట్లు తెలిసింది. ఈమేరకు శనివారం ఆర్డీఓ అలివేలు మండలంలో పర్యటించి రేషనలైజేషన్‌లో భాగంగా అదనంగా ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాలు మంజూరైతే మండలంలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 54కు పెరగనుంది. ఆర్డీఓ పర్యటనలో తహసిల్దార్ అశోక్‌కుమార్, డిటి కోమల పాల్గొన్నారు.

# విద్యార్థులకు అట్లాస్‌ల అందజేత

గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు కొమురంభీం యువజన సంఘం ఆధ్వర్యంలో అట్లాస్‌లతో పాటు స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాటిని విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అడ్వకేట్ వాసం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకు దూరం కాకుండా ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకొని కార్పోరేట్‌కు ధీటుగా విద్యనభ్యసించి వారు ఎంచుకున్న రంగాల్లో ముందంజలో నిలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ, హెచ్ఎం శ్యామల, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, గ్రామదార బిజ్జ పొట్టయ్య, వాసం వీరస్వామి, ఈసం రమేష్, ఉపాధ్యాయసిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలల బలోపేతానికి పేరెంట్స్ సహకరించాలి



గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ కోరారు. గూడూరు మండలంలోని భూపతిపేట యుపిఎస్‌లో శనివారం నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాలలో నిర్వహించే పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలని, తమ విద్యార్థుల విద్యా ప్రగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని దానికనుగుణంగా తమ పిల్లలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా విద్యార్థులు తమ చదువులో మంచి ప్రగతిని సాధించి ఉత్తమ భవితను పొందుతారన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు తమకున్న పరిజ్ఞానంతో కృషి చేయాలని, టీచింగ్ అండ్ లర్నింగ్ పద్ధతులను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో హెచ్ఎం గోపి, ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ పాల్గొన్నారు.

## విద్యార్థి వ్యతిరేకవిధానాలకు పాల్పడుతున్న బిజెపి




కేసముద్రం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విద్యార్థి వ్యతిరేక విధానాలకు, విద్యా కాషాయీకరణకు తెగబడుతున్న కేంద్రంలోని బిజెపికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్‌స్టాలిన్ కోరారు. ముంబాయిలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల్లో తాను పాల్గొనడం జరిగిందని, ఆ సమావేశాల్లో కేంద్రంలోని బిజెపి పాలకులు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానం-2020 పూర్తిగా విద్యా విధానాన్ని నిర్వీర్యం చేసే విధంగా ఉందని చర్చల్లో అభిప్రాయపడ్డారన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీల ప్రకారం తెలంగాణాకు విద్యాసంస్థలు కేటాయించకుండా బిజెపి ప్రభుత్వం కక్షపూరిత ధోరణి అవలంబిస్తున్నట్లు ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. కాగా నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్ఎఫ్‌తో పాటు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వచ్చే నెల 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించేందుకు సదస్సులో నిర్ణయించినట్లు అశోక్‌స్టాలిన్ తెలిపారు.

## హోమియోపతిలో పట్టా పొందిన లహరిక

కొత్తగూడ డిసెంబర్ 16 ప్రభాతవార్త

కొత్తగూడకు చెందిన ఆర్ఎంపి డాక్టర్ కొత్తూరు కృష్ణ, వెంకటలక్ష్మి దంపతుల ప్రథమ కుమార్తె లహరిక మహబూబ్ నగర్ యూనివర్సిటీలో చదువుతూ హోమియోపతి లో డాక్టర్ పట్టా సాధించింది. అందుకు తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లహరిక మాట్లాడుతూ తండ్రి కృష్ణ ఆర్ఎంపి డాక్టర్ గా ఏజెన్సీ ప్రాంతంలో ఉంటూ ప్రజలకు ప్రథమ చికిత్సలు చేస్తూ జీతనం గడుపుతూ తనతోపాటు చెల్లి చందన ను కూడా ఉన్నత చదువులూ చదివిస్తున్నాడని, తల్లి దండ్రుల కష్టాలను చూసి ఉన్నత చదువు ను పట్టుదలతో చదివి హోమియోపతి డాక్టర్ పట్టాను పొందానని తెలిపింది. లహరిక కు మండల ప్రజలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.






## చికిత్స పొందుతూ యువకుడు మృతి



గూడూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన మడిపెల్లి సచిన్ (28) శనివారం మృతి చెందాడు. సచిన్ వారం రోజుల క్రితం ఇంట్లో పురుగులమందు సేవించి అస్వస్థతకు గురయ్యాడని, రెండు రోజుల తర్వాత ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్సకై వరంగల్ ఎంజిఎంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఉద్యోగం దొరకలేదనే మనస్తాపంతో సచిన్ పురుగులమందు సేవించాడని అతని మిత్రులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ సంఘటనపై శనివారం రాత్రి వరకు తమకెలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు.

## మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలకాలి

గంగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 17న ములుగుకు రానున్న రాష్ట్ర పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూర్యసీతక్కకు ఘనస్వాగతం పలికేందుకు గంగారం మండలం నుండి పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలి రావాలని కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసారు. మంత్రిగా బాధ్యతలు చేపటిట్టిన తర్వాత తొలిసారిగ నియోజకవర్గంలో అడుగుపెడుతున్న సీతక్కకు మహ్మద్‌గౌస్‌పల్లి వద్ద పెద్దెత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు జరుగుతున్నందున గంగారం మండలం నుండి కూడా పార్టీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వాగత కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## బాధితున్ని పరామర్శించిన శ్రీనుబాబు



కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన అల్లం రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా వారిని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శనివారం పరామర్శించారు. అదేవిధంగా వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కాటారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గంటగూడెంకు చెందిన జాడీ ధర్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శనివారం 50కిలోల బియ్యంను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండగోర్ల సారయ్య, మెట్టు ఆనందం, గంట విక్రమ్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గంట రాజబాబు పాల్గొన్నారు.



# నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు చెల్లింపులు

**మొదటి పేజి తరువాయి :**

జరుపుతాయని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బల్దియా పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తి అయిన పలు అభివృద్ధి పనులు బిల్లుల చెల్లింపుల కోసం హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి స్వయంగా కమిషనర్ క్షేత్రస్థాయిలో నిర్మాణాలు సిబ్బందితో కలిసి టేపుతో కొలతలను వేయించి నాణ్యతను పూర్తిస్థాయిలో పరిశీలించిన ఘనత





బల్దియా చరిత్రలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాకే దక్కుతుంది. ఇందులో భాగంగా హన్మకొండ బాలసముద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్మించిన సిసి రోడ్డు పనులు నంది హిల్స్ సమీపంలో కల్వర్టు, డ్రైన్ పనులు, శాయంపేటలో డ్రైన్ నిర్మాణ పనులను ప్రెసిడెన్సీ స్కూల్ సమీపంలో డ్రైన్, గోకుల్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి అగ్రిమెంట్‌లో పేర్కొన్న నిబంధనల మేరకే పనులు పూర్తి చేశారో పరిశీలించారు. అలాగే నగరంలోని వివిధ బడా భవనాల నిర్మాణాల అనుమతులు కోసం టిఎస్ బిపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో వాటికి అనుమతులు మంజూరు చేయడం కోసం హన్మకొండ ప్రాంతంలో బాలసముద్రం, ప్రశాంత్ నగర్, నంది హిల్స్, హసన్ పర్తి, బీమాం, నయిం నగర్, ప్రాంతాల్లోనూ క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. అంతుకు ముందు బాల సముద్రంలో గల క్వాలిటీ కంట్రోల్ కార్యా లయంను సంద ర్శించిన కమిషనర్, శిక్షణ కలెక్టర్‌కు ఇంజనీరింగ్ అధికారులు క్వాలిటీ నిర్ధారణ తీరును వారికి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట డిఈ సంతోష్‌బాబు, టౌన్ ప్లానింగ్ అధికారులు బషీర్, సుష్మ, ఏఈలు



కార్తిక్‌రెడ్డి, ఆజ్మీరా శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ ఉన్నారు.

# బూత్ లెవల్ అధికారుల విధులు అంశాలపై శిక్షణ

**మొదటి పేజి తరువాయి :**



హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు నమోదు మార్పులు, చేర్పులు బూత్ లెవల్ అధికారుల విధులు తదితర అంశాలపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఎల్ఎంటీఎస్‌కు శిక్షణ ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారి పాత్ర, విధుల బాధ్యతల గురించి శిక్షణ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్రం ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శనివారం అసెంబ్లీ స్థాయి మాస్టర్ల ట్రైనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో బూత్‌స్థాయి అధికారి ఓటర్‌గా నమోదు చేయడానికి, మార్పులు చేర్పుల గురించి ఏ యే ఫారాలు నింపాలి, గృహసందర్శన సమయంలో ఓటరు నమోదు తీసుకోవాల్సి న ధ్రువపత్రాలు ఏమీ అవసరం, మార్పులు, చేర్పులకు ఏ ఫారం వాడాలి అనేదానిమీద శిక్షణ ఇచ్చారు. బూత్‌స్థాయి అధికారి గురించి కొన్ని ముఖ్యమైన వివరాలు తెలిపారు. ప్రజాప్రతినిథ్యం చట్టం 1950లోని 13ది(2)క్రింద ఈ సబూత్‌స్థాయి అధికారులను ప్రభుత్వ, సెమీ గవర్నమెంట్, స్థానిక సంస్థల నుంచి నియమించాలని, క్షేత్రస్థాయిలో బూత్‌స్థాయి అధికారి ఎన్నికల కమిషన్ యొక్క ప్రతినిధిగా వ్యవహ రిస్తారన్నారు. ఈ అధికారులు తనకు కేటాయించిన పోలింగ్ ప్రాంతానికి సంబంధించిన ఫీల్డ్‌లో ఉన్న వాస్తవిక సమాచారం సేకరణ, పౌరుల నుంచి రిజిస్ట్రేషన్ ఫారాలు సేకరణ, రివిజన్ ప్రాసెసింగ్ వంటి కార్యక్ర మాలు చేస్తారన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన విషయాల్లో స్థానిక ప్రజలకు మార్గదర్శిగా తత్వవేత్తగా, స్నేహితుడిగా వ్యవహరి స్తారన్నారు. సమాచార సేకరణ వెరిఫికేషన్, అర్హులైన ఓటర్లు చనిపోయిన ఓటర్లు గుర్తించడం అక్కడికి కొత్తగా నివసించడానికి వచ్చిన ఓటర్లు అందరి సమాచారాన్ని ఎన్నికల యొక్క మొత్తం పర్యవేక్షణ బీఎల్ఓ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌తో కలిసి బాధ్యత వహిస్తారని, ఒక స్మార్ట్ బీఎల్‌డీవో ఫారాలు ఇతర సమాచారం సబ్‌మీట్ చేయడానికి బీఎల్ఓ యాప్ వాడుతారని తెలిపారు.

**- బీఎల్ఓ యాప్ యొక్క ప్రధాన విధులు..:**

చెక్‌లిస్ట్ లేదా ఫారం ఫీల్డ్ వెరిఫికేషన్, ఏశ్యూర్డ్ మినిమం ఫెసిలిటి/ఎక్స్టెండెడ్ మినిమం ఫెసిలిటీ సమాచార సేకరణ, పోలింగ్ కేంద్రాల యొక్క జీఐఎస్ కోఆర్డినేట్స్‌ను క్యాప్చర్ చేయడం, పోలింగ్ కేంద్రాల యొక్క ఫోటోలు అప్‌డేట్‌చేయడం, ఫారాలు సబ్మిట్ చేయడం, చిరునామాల్లో లేనివాళ్ల చిరునామాలు మారిన వాళ్లు, చనిపోయిన వారి సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, మాస్టర్ ట్రైనర్లు సురేందర్‌రెడ్డి, కోటయ్య, రామరాజు, జితేందర్‌రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలి

*మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్16,ప్రభాతవార్త*

విద్యార్థుల ప్రగతిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం మండలం లోని ముడుపుగల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక దృక్పథాన్ని ప్రొత్స హించా లన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి విద్యార్థికి ఒక రీడింగ్ కార్నర్ ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు తల్లిదండ్రు లతో కమ్యూనికేషన్ ఉండాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించా లన్నారు. విద్యార్థులను ఇతరులతో ఎప్పుడు పోల్చి చూడ కూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎస్.వెంకటేశ్వర్‌రావు, ఎసిజిఈ మందుల శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులు నిత్యం తెలుసుకోవాలన్నారు. సమా వేశానికి అధికసంఖ్యలో తల్లిదండ్రులు హాజరుకావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రాథమిక దశలో విద్యాపునాది గట్టిగా ఉండా లంటే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్ళెం వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు వై.యాకయ్య, జి.ప్రసాదరావు, టి.సునిత, ఇద్దయ్య, ఆఫీస్ సబార్డినేట్ అనిత, విద్యార్థుల తల్లిదండ్రులు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**- సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తా**

**- అడిషనల్ కలెక్టర్ సుహాసిని**

*జనగామ టౌన్, డిసెంబరు 16 ప్రభాతవార్త :*



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహిళ శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జనగామ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నుంచి గాయత్రి ఫంక్షన్‌హాల్ వరకు నిర్వహించే ఈ ర్యాలీని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.సుహాసిని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ సుహాసిని మాట్లాడుతూ మీరు వికలాంగులు కాదని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు. అదేవిధంగా ఇటీవల ధర్మకంచ స్టేడియంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని అభినందించి బహుమతులను అందచేశారు. అనంతరం జిల్లా సంఘం కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, డీఆర్‌డీవో ముగులయ్య, జనగామ ఎంపీపీ కళింగరాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్, డీఎస్‌వో రోజారాణి, జనగామ ఎస్ఐ శ్వేత, జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, డీసీపీవోలు రమాదేవి, ఫ్లోరెన్స్, దివ్యాంగుల కమిటీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప భారత్ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ములుగు అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్**

*ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :*

కే ం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని ములుగు అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్ అన్నారు. ములుగు గ్రామ పంచాయతీ వద్ద శనివారం ఈ నెల 16 నుండి 2024 జనవరి 25 వరకు చేపట్టనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు సామాజిక భద్రత, ఆయుష్మాన్ భారత్, సాధికారతపై మహిళలకు భరోసా ఆత్మ నిర్భర్ భారత్ పిఎం జన్‌ధన్ మొదలగు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింత చేరువ చేయడంలో భాగంగా చేపట్టిన హమార సంకల్ప్ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా జిల్లాకు రెండు ప్రచార వాహనాలు చేరుకున్నాయని , నాలుగు వాహనాలు డిసెంబర్ 16 నుండి 2024 జనవరి 25 వరకు ప్రతి రోజు జిల్లాలోని రెండు వాహనాల ద్వారా



నాలుగు గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎంపీడీఓలు వార్త పూర్వకంగా రూపొందించి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులకు, మండలం పరిధిలోని ప్రజా ప్రతినిధులకు లిఖిత పూర్వకంగా తెలుపాలని సూచించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన అవగాహన కార ్యక్రమాలలో ఆయా శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాల గురించి తెలియజేయాలని అన్నారు. గ్రామాలలో విధులను సక్రమంగా నిర్వహించి, అద్భుత ప్రగతిని కనబరిచిన క్షేత్ర స్థాయి సిబ్బందిని గుర్తించి వారిని సన్మానించాలని తెలిపారు. వాహనం గ్రామానికి చేరుకొని తిరిగి వెళ్లె వరకు పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్ పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రాజ్ కుమార్, ఎంపీడీ బాలస్వామి, ఎస్‌బిఐ ములుగు బ్యాంకు మేనేజర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.